Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 277 పేజీలు 8 వెల : 5 బుధవారం 08 ఏప్రిల్ 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను



ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



2లో..

## ఎబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి

ఇది ఫ్యాక్షన్ రాజకీయాలకు పరాకాష్ట

తీవ్రంగా ఖండించిన చంద్రబాబు, లోకేశ్





2లో..

### రూ.39,436 కోట్లతో విలువైన

# 31 ప్రాజెక్టులు

## చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ ఆమోదం

- రుషికొండ భవనాల వినయోగం
- ఆదయ వనరుగా మార్చుకోవాలని నిర్ణయం
- కల్పక్కంలో ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్
- అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు
- ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు అభినందనలు

ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహక బోర్డు గ్రీన్‌సిగ్నల్

మోదీ నాయకత్వంలో అణుశక్తి రంగంలో భారత్ దూసుకుపోతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. తమిళనాడులోని కల్పక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని విజయవంతంగా సాధించింది.



2లో..

### ఆంధ్రజ్యోతి కథనాలు

## సరికాదు

నేడు వాటి కార్యాలయాల ముందు నిరసనలు

ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స

అమరావతికి తాము వ్యతిరేకం కాదని...అక్కడ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని చెప్పకొచ్చారు. కూటమి కృషితోనే భోగాపురం వచ్చిందని ఒప్ప కొంటున్నానని అన్నారు. తాము ఈ ఎయిర్‌పోర్టుకి అన్ని అనుమతులు తెచ్చామని..కానీ ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌కి దారి లేదని ప్రస్తావించారు.


### రాజధానిగా అమరావతి

## చట్టబద్ధత

గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం




2లో..



2లో..

### ఇరాన్ నాగరికత అంతమై పోవడం

## ఖాయం

ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు

హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు

మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్



2లో..

## ఇక చర్చల్లేవ్..!

### ద్వారాలు మూసేసిన ఇరాన్

ప్పందం చేసుకునేందుకు ఇరాన్ ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లో ఒప్పందం చేసుకోబోమని తేల్చి చెప్పింది. తాజాగా ఒప్పందం రద్దు కావడంతో డెడ్‌లైన్‌కు ముందుగానే అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా భీకర దాడులు చేస్తున్నాయి. దీంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి.

## యూరియా యాప్‌పై

### హర్షం వ్యక్తం చేసిన రైతులు

యూరియాను శాస్త్రీయంగా వాడాలి

అధిక వాడకం వల్ల భూసారం తగ్గిపోతుంది

మంత్రి తుమ్మల



2లో..

## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది.

2లో..



# వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

**పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం**



హైదరాబాద్: తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. ఒక్కోసారి పిడుగు పడ్డ ప్రదేశంలోనే మరోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్‌ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.

# ఇక చర్చల్లేవ్..!

## ద్వారాలు మూసేసిన ఇరాన్



హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు ముగుస్తున్న వేళ ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాతో జరుగుతున్న శాంతి చర్చలకు ద్వారాలు మూసేసింది. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వరంగ మీడియా సంస్థ టెహ్రాన్ టైమ్స్ వెల్లడించింది. "అమెరికాతో ఉన్న అన్ని దౌత్య, పరోక్ష సంభాషణ మార్గాలను ఇరాన్ మూసివేసింది. ఇరు దేశాల మధ్య సందేశాల మార్పిడిని కూడా నిలిపివేసింది" అంటూ టెహ్రాన్ టైమ్స్ 'ఎక్స్' వేదికగా పేర్కొంది.ట్రంప్ ఇచ్చిన గడువు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 5:30 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి 8 గంటలు) ముగియనుంది. అప్పట్లోగా హర్మూజ్‌ను తెరవకపోతే ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్కేంద్రాలను నేలమట్టం చేస్తామని ట్రంప్ ఇది వరకే హెచ్చరించారు. తాజాగా ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా.. అమెరికా, దాని మిత్రదేశాలు కూడా తమ దెబ్బ రుచి చూస్తాయని ఇరాన్ పేర్కొంది. ఈ క్రమంలోనే ఈజిప్టు, పాకిస్థాన్, తుర్కియే మధ్యవర్తిత్వంలో ఇరు దేశాల మధ్య జరుగుతున్న చర్చలకు ముగింపు పలికింది. శాంతి చర్చల్లో భాగంగా 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన తీసుకురాగా ఇప్పటికే ఇరాన్ తిరస్కరించిన విషయం తెలిసిందే.

# ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని పౌర, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. అంతర్జాతీయ నేరంగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించినప్పటికీ అమెరికా దాడులు కొనసాగిస్తోంది.ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్ లో ఉన్న దాదాపు 50 లక్ష్యాలపై తమ దళాలు దాడులు జరిపినట్లు అమెరికా వెల్లడించింది. అక్కడి రక్షణ వ్యవస్థలపై కూడా దాడులు చేసినట్లు తెలిపింది. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి మెరైన్‌లతో ఆపరేషన్ చేపట్టడానికి అగ్రరాజ్యం యోచిస్తున్నట్లు సమాచారం. ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ అమెరికా–ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ స్పందించింది. ఈ రాత్రికి ఇరాన్ నాగరికత తుడిచి పెట్టుకోబోతోందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టింది.

# రూ.39,436 కోట్లతో విలువైన 31 ప్రాజెక్టులు

అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన 16వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.

ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహక బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. సాగు వ్యర్థాల సద్వినియోగం కోసం యూనిట్ల ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాయలసీమను సౌరవిద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో సౌరవిద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని, సౌరవిద్యుత్ సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులు ఆకర్షించాలని సీఎం సూచించారు.



**రుషికొండ భవనాల వినియోగం ఆదయ వనరుగా మార్చుకోవాలని నిర్ణయం**

అమరావతి విశాఖ రుషికొండ భవనాల వినియోగంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ తమ అధ్యయన తుది నివేదికను సిద్ధం చేసింది. సచివాలయంలోని మంత్రి కందుల దుర్గేశ్ కార్యాలయంలో సబ్ కమిటీ ఐదోసారి భేటీ అయ్యింది. మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాలవీరాంజనేయస్వామి వర్చువల్‌గా హాజరయ్యారు. గత నాలుగు భేటీల్లో తీసుకున్న నిర్ణయాలపై చర్చించిన మంత్రులు.. పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలపై తుది నివేదిక సిద్ధం చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతోపాటు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి. ఈ భవనాల నిర్వహణకు తాజ్, అట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా.. వాటికి అవకాశం కల్పించే అంశంపై కమిటీ చర్చించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు, రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి, తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ తెలిపారు.

**కల్పక్కంలో ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్**
**అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు**
**ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు అభినందనలు**

అమరావతి దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందన్నారు. దేశ అణు కార్యక్రమంలో రెండో దశకు ముఖ్యమైన మైలురాయి సాధించామని తెలిపారు. మోదీ నాయకత్వంలో అణుశక్తి రంగంలో భారత్ దూసుకుపోతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. తమిళనాడులోని కల్పక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని విజయవంతంగా సాధించింది. దీంతో దేశ అణు కార్యక్రమంలో రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత శాస్త్రీయ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొంటూ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని అభినందనలు తెలిపారు.

# ఆంధ్రజ్యోతి కథనాలు సరికాదు

విశాఖపట్నం: ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ వార్తా వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఎవరైనా విమర్శ చేస్తే విధాన పరంగా ఉండాలన్నారు. ఇందుకు నిరసనగా బుధవారం ఏపీలోని అన్ని జిల్లాల్లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని వైసీపీ కార్యాలయంలో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి మావిగాన్ అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారని అన్నారు. రాజధాని పరిధిలో వీటిని తీసుకురమ్మని తాము అంటున్నామని.. ఇందులో తప్పు ఏం ఉందని చెప్పారు. తమ నాయకుడు అభిప్రాయాన్ని తాము గౌరవిస్తున్నామన్నారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని...అక్కడ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. కూటమి కృషితోనే భోగాపురం వచ్చిందని ఒప్పు కొంటున్నానని అన్నారు. తాము ఈ ఎయిర్‌పోర్టుకి అన్ని అనుమతులు తెచ్చామని..కానీ ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌కి దారి లేదని ప్రస్తావించారు. అందుకే తాము భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దారేదని అడుగుతున్నామన్నారు. రుషికొండ భవనాలు తమ కోసం ఉంచుతున్నారేమోనని అన్నారు. ఏపీలో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని చెప్పారు. మహిళలు రోజుకోకరు హత్యకు గురవుతున్నారని, వారిపై అత్యాచారాలు జరుగుతున్నాయని బొత్స సత్యనారాయణ ఆరోపించారు

# యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు



హైదరాబాద్:దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించవద్దని కోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, రానురాను దిగుబడులు కూడా తగ్గుతాయని, చీడ పీడల సమస్యలు పెరుగుతాయని తెలిపారు. ఇప్పుడు పంటల కోతల సమయం వచ్చిందని, రైతులు కోతల అనంతరం వచ్చే పంట వ్యర్థాలను కాల్చవద్దని అన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా.. ఈ రోజు నిర్వహించి రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రిగారు.. యూరియా యాప్ మరియు యూరియా వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికంగా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. యూరియా యాప్ పై రైతుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని, ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని, ఉచిత సమయంలో తెచ్చుకునేందుకు వీలు కలిగిందని, దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియా యాప్ ని కొనియాడారు. భవిష్యత్తులో కూడా యూరియా యాప్ తోనే యూరియా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని రైతులు కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, రైతుల అభిప్రాయాల మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రిగారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు మంత్రి వివరించారు. రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చుని, పామాయిల్ పంటను వేసి కూడా వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులందరు పామాయిల్ పంటను వేసినట్లయితే స్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని అన్నారు. సచివాలయంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రతిపాదించిన డంపింగ్ యార్డు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.

# ఎబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి

అమరావతి: హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడి యత్నాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు, రౌడీలు దాడికి దిగడం మీడియా స్వేచ్ఛపై దాడిగా సీఎం అభివర్ణించారు. సొంతంగా మీడియా సంస్థలను నడుపుతూ.. మీడియాను అడ్డుపెట్టుకుని అనైతిక చర్యలకు పాల్పడుతోన్న వైసీపీ.. తమను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతిపై ఆరోపణలు, దూషణలు చేయడం అసంబద్ధం అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మీడియా సంస్థలపై, ఆంధ్రజ్యోతిపై అనేక వేధింపులకు, కుట్రలకు పాల్పడినా నిబ్బరంగా నిలిచాయి తప్ప భయపడలేదని చంద్రబాబు గుర్తుచేశారు. రౌడీ మూకలను వెంటేసుకుని స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మీడియా కార్యాలయంపైకి వెళ్లడం వైసీపీ రౌడీ సంస్కృతికి నిదర్శనమని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. వేమూరి రాధాకృష్ణ దశాబ్దాలుగా కేసులు, దాడులు, ఒత్తిళ్లకు భయపడ కుండా పత్రికను, ఛానల్‌ను నడుపుతున్నారన్నారు. దాడులు, నిరసనలు, బెదిరింపులతో మీడియాను భయపెట్టాలనే వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అధికారంలో ఉండగా మహిళల పట్ల, సొంత కుటుంబ సభ్యుల పట్ల వైసీపీ నాయకులు, ఆ పార్టీ అధ్యక్షుడు వ్యవహరించిన తీరును మహిళా సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. రాజధానిపై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక.. దాడులు నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు. ఈ దాడులను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్షన్ బెదిరింపులకు రాధాకృష్ణ భయపడే వ్యక్తి కాదని లోకేశ్ అన్నారు.

'జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ రౌడీ మూకలు ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం ఆ పార్టీ విష సంస్కృతిని మరోసారి బయటపెట్టింది.

# రాజధానిగా అమరావతి చట్టబద్ధత

**గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం**

అమరావతి: రాజధానిగా అమరావతి చట్టబద్ధత, గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు సమీపంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో అమరావతి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజధాని రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. న్యాయమూర్తుల బంగ్లాల నుంచి హైకోర్టు వరకు ర్యాలీగా వెళ్లారు. ఆపై న్యాయస్థానం వద్ద జాతీయ పతాకానికి న్యాయవాదులు, రైతులు నమస్కారం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాజధాని అమరావతిని కాపాడిన ప్రాణదాతగా నాటి మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్‌కు పువ్వులు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు రాజధాని రైతులు. న్యాయస్థానం, శాసనమండలి చొరవతో అమరావతి అజరామరమైందని రైతులు తెలిపారు. హైకోర్టు ముందున్న త్రివర్ణపతాకం ఎదుట నిలబడి 'జై అమరావతి' అంటూ నినాదాలు చేశారు. అమరావతిని కాపాడినందుకు హైకోర్టుకు రైతులు హారతి పట్టి, సాష్టాంగ నమస్కారం చేశారు. హైకోర్టు వద్ద సంబరాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు, రెరా చైర్మన్ శివారెడ్డి, గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ గోనుగుండ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## మరింత పటిష్టంగా కాలేజీ విద్య


అమరావతి:కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాలేజీ విద్యను రీ–ఓరియేంటేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు అధ్యయనం చేయాలని, యూనివర్సిటీలతో నిత్యం అనుసంధానం చేసుకోవాలని సూచించారు. మంగళవారం ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ట్రెడిషన్ కోర్సులతో పాటు డిమాండ్ ఉన్న కోర్సులను, కొత్త కరిక్యులాన్ని ప్రవేశపెట్టేలా కసరత్తు చేయాలని నిర్దేశించారు. ఈ మేరకు కరికుల్యాన్ని రీ–స్ట్రక్చర్ చేసేలా చూడాలన్నారు. అలాగే యూనివర్సిటీల ర్యాంకింగులు కూడా మరింతగా పెరగాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశంచేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నిర్దేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు. ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలని మార్గనిర్దేశర చేశారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా తాము ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోందని.. ఇది కొనసాగాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంతోపాటు ఇంటి స్థలాల పంపిణీ పక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్లు సర్వేలో తేలిందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని ఎంత వేగంగా చేపడుతున్నారో.. ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదే స్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నామన్నారు. రీచుల వద్ద, స్టాక్ యార్డుల వద్ద రవాణా పేరుతో కానీ... ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదని హుకుం జారీ చేశారు. ఈ విషయంపై పటిష్ఠ నిఘా పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీతోపాటు... మిగిలిన యూనివర్సిటీలు కూడా ర్యాకింగులను మరింతగా పెంచుకోవాల్సి ఉందని సూచించారు. ఇదే సందర్భంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ కూడా మరింత యాక్టివ్‌గా ఉండాలని.. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని నిర్దేశించారు. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు కానీ... విమర్శలు కానీ రాకూడదన్నారు. శాప్ విభాగం తన యాక్టివిటీని మరింత పెంచుకోవాలని సూచించారు. 5కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల్లో, యువతలో ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కల్పించేలా శాప్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని..

ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయని.. ఇలాంటి వాటిని నివారించాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళు ,, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరీష్‌రావు అరెస్ట్



దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు .. కాంగ్రెస్ నేతలు భూములను దోచుకుంటున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం ఎంత అణచివేసినా ప్రజలు, రైతుల తరపున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. బాధిత రైతులను కలిసేందుకు వెళ్లకుండా హరీశ్‌రావు సహా బీఆర్‌ఎస్ నేతలపై ఆంక్షలు, హౌస్ అరెస్టులపై మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. అక్రమంగా పేదల భూములను గుంజుకుంటున్న ప్రభుత్వం.. బాధితులను కలవడానికి వెళ్తుంటే ఇన్ని నిర్బంధాలా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుందని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. రైతుల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టులా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొందన లేదని అన్నారు. బీఆర్‌ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీశ్‌రావు అంటే ఎందుకంత భయమని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజల పాలిట శాపంగా మారుతున్న పాలన అని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ అవినీతిని బయటపెడుతూనే ఉంటామని హెచ్చరించారు. అరెస్టు చేసిన బీఆర్‌ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జిల్లాస్థాయిలో మహిళా ఉద్యోగుల కోసం ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయాలి :- యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నవీన్ పాటి

**గోనెగండ్ల ఉత్తేజిత న్యూస్ :-( రిపోర్టర్ రుద్ర )**



:- గోనెగండ్లలోఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నవీన్ పాటి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా స్టాఫ్ రూమ్స్ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మహిళా ఉపాధ్యాయుల కోసం టాయిలెట్స్, వాష్ రూమ్స్ కూడా నిర్మించాలని వారు కోరారు. అలాగే జిల్లాస్థాయిలో మహిళా ఉద్యోగుల కోసం ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే మహిళా ఉద్యోగుల తల్లిదండ్రులను వారి అత్తమామలను చూసుకోవడం కోసం పేరెంట్ కేర్ సెలవులు మంజూరు చేయాలని వారు కోరారు. అలాగే ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గుమ్మల బాబు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు .ఈ సమస్యలన్నీ పరిష్కారం కోరుతూఈ నెల 2 నుండి 12 తేదీ వరకు మహిళా ఉపాధ్యాయుల సంతకాల సేకరణ ,ఆ తర్వాత ఈనెల 19వ తేదీన విజయవాడలో మహిళ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల గౌరవ అధ్యక్షులు లింగన్న జిల్లా కౌన్సిలర్స్ నరసింహులు, జక్రియ మండల నాయకులు నాగరాజు,ఈశ్వర్ ,వీరేశ్ రంగస్వామి, శేఖర్,నరసింహులు,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి ఫరూక్ కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర దంపతులు

**నంద్యాల,ఆళ్లగడ్డ,చాగలమర్రిలో గ్రంథాలయాలను తనిఖీ చేసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ ను ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,తుగ్గలి మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి లు మంగళవారం రోజున నంద్యాల లోని మంత్రి ఫరూక్ నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ నాగేంద్ర దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి కొత్తూరు సుబ్రమణ్య స్వామి ప్రతిమను అందజేశారు. ఉమ్మడి జిల్లాల యందు గ్రంథాలయాల అభివృద్ధి కొరకు కృషి చేయాలని, రానున్న రోజులలో గొప్ప అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు కల్పిస్తారని మంత్రి ఫరూక్ తెలియజేసినట్లు గ్రంథాల సంస్థ చైర్మన్ నాగేంద్ర తెలియజేశారు.పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని ముఖ్యమంత్రి చంద్రబాబు,విద్యాశాఖ మంత్రి లోకేష్ లు గుర్తిస్తారని మంత్రి ఫరూక్ తెలియజేశారన్నారు.అనంతరం ఆయన నంద్యాల జిల్లాలో గల నంద్యాల,ఆళ్లగడ్డ, చాగలమర్రి లో గల గ్రంథాలయాలను తనిఖీ చేసి,పలు రికార్డులను గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర పరిశీలించారు.ప్రభుత్వం నుండి వచ్చే నిధుల ద్వారా,సెస్సు ల ద్వారా,సిఎస్ఆర్ ఫండ్ ల ద్వారా చక్కటి లైబ్రరీ హాల్,నూతన లైబ్రరీ భవనాలను నిర్మించడానికి ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర తెలియజేశారు.అదేవిధంగా విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను కూడా గ్రంథాలయాల యందు అందుబాటులోకి తీసుకువస్తామని ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో ప్రతి విద్యార్థి గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలి...



**గోనెగండ్ల ఉత్తేజిత న్యూస్ :- (రిపోర్టర్ రుద్ర)**

:- మండల కేంద్రమైన గోనెగండ్ల లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు చదువుతున్న గ్రామీణ విద్యార్థులు మరియు కస్తూరిబా పాఠశాల లో చదువుతున్న బాలిక ఇటీవల కర్నూల్ అవుట్డోర్ స్టేడియం నందు బేస్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రసిడెంట్ రాళదొడ్డి శ్రీరాములు యాదవ్, సెక్రెటరీ రమణ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా డాక్టర్ కే వేణుగోపాల్ ,, బాపతిన్ రావు, నాగార్జున, నాగేశ్వరరావు యాదవ్ , వెంకటేశ్ యాదవ్, విజయలక్ష్మి యాదవ్, సంజీవ లక్ష్మి, పాల్గొని సెలక్షన్ జరిగింది. బేస్బాల్ సబ్ జూనియర్ లెవెల్ క్రీడాకారులుగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి గోనెగండ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ముగ్గురు, గోనెగండ్ల కస్తూరిబా పాఠశాల నందు 6 మంది, నందవరం నుండి ముగ్గురు , ఎర్రకోట నుండి ఒకరు సెలెక్ట్ కావడంతో క్రీడా కారి విద్యార్థుల తల్లిదండ్రులు , గ్రామస్తులు పెద్దలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని,విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించి గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ విద్యార్థిని మరియు విద్యార్థుల కు (ఆల్ ద బెస్ట్ ) ఆశీర్వాద దీవెనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య, మణికంఠ, కళ్యాణి ఆంజనేయులు,బబ్లు, పుల్లయ్య రాఘవేంద్ర, ఉమాపతి, లతీఫ్ మాధవి, రాజేశ్వరి, పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచుల సేవలు వెలకట్టలేనివి

**మద్దికేర,యడవలి సర్పంచ్‌లను సన్మానించిన బీజేపీ నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి.**

**మద్దికేర: ఉత్తేజిత న్యూస్:**





గ్రామాల అభివృద్ధి కొరకు సర్పంచులు చేసిన సేవలు వెలకట్టలేనివని పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం రోజున పత్తికొండ నియోజకవర్గం నందు బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నవీన్ రెడ్డి మద్దికేర మండల పరిధిలోని గల మద్దికేర గ్రామ సర్పంచ్ బండారు సుహాసిని,యడవలి గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారులు జయరాముడు లను శాలువాతో వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్‌ల సేవలను ప్రశంసిస్తూ వారికి శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా తుగ్గలి నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని,గ్రామ స్థాయిలో సమస్యలను పరిష్కరించడంలో వారు ముందుండాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో సర్పంచ్‌లు ముఖ్య పాత్ర పోషించాలని ఆయన తెలియజేశారు.మద్దికేర మండల అభివృద్ధికి బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని,ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ తరఫున పూర్తి మద్దతు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.రాబోయే రోజుల్లో పత్తికొండ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేయడం కోసం ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సజీవుడైన దేవుడు ( యేసుక్రీస్తు ) సమాధి నుండి తిరిగి లేచిన యేసుక్రీస్తు:- రెవ. డీనరీ చైర్మన్ వేల్పుల ప్రసాద్

**ఆత్మకూరు ఉత్తెజిత కర్నూలు:-**



కర్నూలు ఎస్ ఏ పి క్యాంప్ సిఎస్ఐ సంఘంలో ఈస్టర్ పండుగను గొప్పగా ఘనంగా జరిపారు. ఈ పండుగ అందరికీ క్రైస్తవులకు అందరికీ చాలా గొప్ప పండుగ. సిఎస్ఐ సంఘ పాస్టర్ . రెవరెండ్ డీనరీ చైర్మన్ .వేల్పుల ప్రసాద్ బాబు మాట్లాడుతూ. క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు. ఇది యావత్ ప్రపంచానికి గర్వంగా చెప్పుకోదక్క విశేషమైన గొప్ప పండగ. ఏసుప్రభువు వారు చనిపోయి తిరిగి లేచాడు అంటే. పునరుత్థాన క్రీస్తు చూపిన ప్రేమ దయ శాంతి మార్గం, సమస్త మానవాళి, అనుసరణీయం అని ప్రేమ క్షమాపణలు జీవితాన్ని.నూతన అన్ని ఇస్తాయి ఇది నిరూపించడానికి. సమాధి నుండి సజీవుడై తిరిగి వచ్చాడు. ప్రేమ అనురాగం, ప్రతి ఒక్కరికి ఒకరి పట్ల ఒకరికి పగలు ద్వేషాలు ఉండకూడదు. అందరూ సమానులే సమానత్వం తోని ఉండాలి అని. ప్రసాద్ బాబు. దైవ సందేశం ఇచ్చారు. పాస్టర్ అమ్మ వేల్పుల.శాంతకుమారి మాట్లాడుతూ యేసుక్రీస్తు వారు తాను ముందుగా చెప్పినట్లుగా గుడ్ ఫ్రైడే సర్వ మానవాళి పాపముల కొరకు ఏ దోషము చేయని ఆయన మన పాపముల కొరకు తనే సిలువ మరణము పొంది మనలకు పాపములనుండి విడుదల అనుగ్రహించెను.శుక్రవారం దినమున సిలువలో మరణించిన యేసుక్రీస్తు వారికి ఒక రాత్రి సమాధిలో రోమా ప్రభుత్వం 16 మంది సైనికుల అత్యంత భద్రత కాపలాగా ఉంచారు.అయిన కానీ ఆయన యేసుక్రీస్తు వారు ముందుగా చెప్పినట్లుగా మూడవ దినమున సమాధిలో నుండి శరీరముతో మరణమును గెలిచి తిరిగి లేచాడు.ఈ జగత్తు పుట్టినది మొదలు యేసుక్రీస్తు వారు ఒక్కరే సమాధిలో నుండి తిరిగి సజీవుడుగా తిరిగి లేచిన ఆయన తన పరలోక రాజ్యానికి నిత్య రాజ్యమునకు వారసులుగా తీసుకెళ్తారు అని దైవ సందేశం పాస్టర్ ప్రసాద్ బాబు మరియు శాంతకుమారి వారు సందేశం తెలిపారు వచ్చిన వారందరికీ. క్రైస్తవులు బోధనలు చాలా చక్కగా వివరించడం జరిగింది. . కానీ నాకు దేవుడు ఈరోజు అంటే మనకోసం మన పిల్లలకోసం యేసుక్రీస్తు వారు ప్రాణం పెట్టి చనిపోయి మనకోసం యేసుక్రీస్తు వారు చెప్పినట్లు 3 వ రోజు తిరిగిలేచాడు సంఘా పెద్దలు మరియు ఇంచార్జీస్ మంచిగ దేవుడు నీ స్తుతించడం జరిగింది.ప్రార్థనలో పాల్గొన్నారు.. విశ్వాసులందరికి ఆశీర్వాద భోజనాలు పెట్టడం జరిగింది.. ఈ కార్యక్రమం లో శ్రీ పట్నం డేవిడ్ సెక్రటరీ, డాక్టర్. హెప్సీబా రాణి ట్రెజరరీ మరియు కమిటీ మెంబెర్స్ వేల్పుల. శాంతకుమారి ఉమెన్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ మరియు నిర్మలా పద్మ ఉమెన్స్ ఫెలోసిప్ సెక్రటరీ మరియు ఆరాధన అనంతరం వెంకటరమణ కాలని దుర్గా స్వీట్ వారు సంగమంతటికి స్వచ్ఛమైన స్వీట్ స్, పంచడం జరిగినది. ఈ కార్యక్రమం లోపునరుత్తన పండుగ కార్యక్రమం వచ్చిన వారందరికీ బోజనాలు పెట్టడం జరిగింది.

## ముంపు బాధితులకు ఆత్మహత్యలు శరణ్యం... ప్రభుత్వం ఆదుకోవాలి... నిరుద్యోగుల డిమాండ్

**దీక్ష శిబిరం వద్ద భిక్షాటన చేపట్టిన ముంపు బాధితులు.**

**జీవో 98 క్రింద నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలి.**

**ఉత్తేజిత ప్రతినిధి.నందికొట్కూరు,ఏప్రిల్: 7:.**



...శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని నిరుద్యోగులకు జీవో 98 ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 13 రోజులుగా పట్టణంలోని అల్లూరు రోడ్డు సెంటర్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టిన నిరుద్యోగులు మంగళవారం దీక్ష శిబిరం ఎదుటనే మోకాళ్లపై నిలబడి భిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీశైలం నీటి ముంపు నిరుద్యోగ సంఘం నాయకులు జయన్న మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వస్వం కోల్పోయి చెట్టుకు ఒకరు పుట్టకొకరుగా చెదిరిపోయిన వారిని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు శ్రీశైలం నీటిముంపు బాధితుల కొరకు జీవో 98 ప్రవేశపెట్టి ఇంటికొక ఉద్యోగం కల్పించాలని సదుద్దేశంతో జీవోను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆ జీవోను ప్రవేశపెట్టి నేటికి 40 సంవత్సరాలు గడిచిన పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఆ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఘనంగా విజయోత్సవాలు జరుపుకున్నప్పటికీ నీటి ముంపు నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో కొంత మంది నిరుద్యోగులకు ఔట్సోర్సింగ్ లస్కర్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం తప్ప అందులో మిగిలిపోయిన రెండో జాబితాలోని 674 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో ఎన్నికల ప్రచార నిమిత్తం నందికొట్కూరు వచ్చిన ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీటి ముంపు నిరుద్యోగులకు జీవో 98 ప్రకారం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. అదే సమయంలో రాష్ట్రంలో యువలం పేరుతో పాదయాత్ర చేస్తూ నందికొట్కూరు వచ్చిన ప్రస్తుత రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారాయణ లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే ముంపు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే నేటికీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి, మంత్రి, స్థానిక ప్రజాప్రతి నిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది నియోజకవర్గంలోని మల్యాల హంద్రీనీవా ప్రాజెక్టుకు జలహారతి సమర్పించేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి 98 జీవో నిరుద్యోగుల సమస్యను తీసుకువెళ్లగా స్పందించిన ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ కు ఇన్ని ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయో నివేదికను సమర్పించాలని ఆదేశించడంతో నంద్యాల జిల్లా కలెక్టర్,ఉమ్మడి జిల్లాల సీఈ, శ్రీశైలం డ్యాం మెయింటెనెన్స్ ఎస్ ఈ లు 205 మందిని 98 జీవో రెండో జాబితాలో ఉన్న 674 మందిలో ఔట్సోర్సింగ్ లస్కర్స్ గా నియమించవచ్చునని ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందన్నారు. జిల్లా ఉన్నత స్థాయి త్రీ మెన్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించి దాదాపు సంవత్సర కాలం అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు.. ముంపు నిరుద్యోగులకు జీవో 98 ప్రకారం ఉద్యోగాలు కల్పించి ఆదుకోకపోతే ఆత్మహత్యలు తప్ప మరో దారి లేదని వారు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నీటి ముంపు నిరుద్యోగ సంఘం నాయకులు దాసరి రాజారావు, వెంకటేశ్వర్లు ,, జమ్మన్న, రవి, నారాయణ,వెంకటేశు లు,శైలజా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## రేణిగుంట రూరల్ ఎస్సైగా సూరె.హరీష బాధ్యతల స్వీకారం...

**రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 7.**

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం రేణిగుంట రూరల్ (గాజులమండ్యం) పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా సూరె.హరీష సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఆమె, బదిలీపై ఇక్కడికి విచ్చేశారు.?బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై హరీష మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణే తన ప్రధమ కర్తవ్యమని ఆమె స్పష్టం చేశారు.ఎస్సై హరీష మాటల్లో..."రేణిగుంట రూరల్ పరిధిలో లా అండ్ ఆర్డర్‌ను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు రక్షణగా ఉంటాను. అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా చూస్తాం. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి మండలంలో ప్రశాంత వాతావరణానికి తోడ్పడాలి."స్థానిక సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె భరోసా ఇచ్చారు.

## పీఎం సూర్యఘర్ ఉత్సవ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఈ శ్యాం బాబు

**ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు సౌర విద్యుత్ సదుపాయం.**

**23.06 కోట్ల నిధులతో 2056 మంది లబ్ధిదారులకు సౌర విద్యుత్ సదుపాయం.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

ప్రధానమంత్రి సూర్యఘర్ ఉత్సవ్ ను కార్యక్రమాన్ని పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ శ్యాం బాబు మంగళవారం రోజున ప్రారంభించారు.తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామం నందు 23.06 కోట్ల అంచనా వ్యయంతో 2056 మంది ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా సౌర విద్యుత్ సదుపాయాన్ని అందించనున్న కేంద్ర ప్రభుత్వ పథక శిలాఫలకాన్ని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ప్రారంభించారు.అనంతరం ఈ పథకం ద్వారా మంజూరైన సోలార్ ప్యానల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శ్యాం బాబు మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ ఉత్సవ్ పథకాన్ని ప్రజలలోకి చేరవేసేలా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ మరియు ఎస్టీ కుటుంబాలకు సబ్సిడీతో ఈ పథకాన్ని అమలు చేస్తుందని ఆయన తెలియజేశారు.ఆసక్తిగల ఎస్సీ,ఎస్టీ ప్రజలు సంబంధిత విద్యుత్ అధికారులను సంప్రదిస్తే ఈ పథకాన్ని వారికి మంజూరు చేస్తారని ఎమ్మెల్యే తెలియజేశారు.పీఎం సూర్యఘర్ పథకం వలన చాలావరకు కరెంటు చార్జిలు తగ్గుతాయని ఆయన తెలియజేశారు.ప్రజలకు ఈ పథకం పై అవగాహన కల్పించడం ద్వారా చాలామంది ఈ పథకం వైపు మొగ్గు చూపుతున్నారని విద్యుత్ అధికారులు తెలియజేశారు. కావున కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ విజయరాజు, పత్తికొండ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ మదన్మోహన్, తుగ్గలి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ సుజాత,పత్తికొండ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేశ్వర్ రెడ్డి, మద్దికేర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రాఫిక్ అహ్మద్,జొన్నగిరి వీఆర్వో కాశీ రంగస్వామి,పంచాయతీ కార్యదర్శి నారాయణ స్వామి,రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు,మాజీ సర్పంచ్ ఓబులేసు,ఉప్పర్లపల్లె సొసైటీ డైరెక్టర్ అప్పా వేణు, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,మధుబాబు,బీసీ మండల అధ్యక్షుడు కృష్ణ,విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి,మిద్దె వెంకటేశ్వర్లు, తిమ్మయ్య చౌదరి,ఎర్రగుడి వెంకట స్వామి,చంద్రశేఖర్ యాదవ్, హోటల్ మల్లి,నీలా మనోహర్,గిరిగేట్ల సత్య ప్రకాష్,లక్ష్మణస్వామి,జయరాముడు తదితర మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్, జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉత్తేజిత దినపత్రిక

# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా., ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ ఉత్తేజిత ఏప్రిల్ 07:**



రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామన మూర్తి, సదరన్ రైల్వే అధికారులు తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, , ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి అర్కొనం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట-కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, అనురాధ , ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా కుంభోత్సవం

**ఉత్తేజిత( శ్రీశైలం ప్రతినిధి)**

ప్రతీ సంవత్సరం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారాలలో ( ఏ వారం ముందుగా వస్తే ఆ రోజు) అమ్మవారికి సాత్వికబలిని సమర్పించేందుకు ఈ విశేష ఉత్సవం నిర్వహించడం సంప్రదాయం.ఈ ఉత్సవంలో గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నరాసి మొదలైనవి అమ్మవారికి సాత్విక బలిగా సమర్పించడం జరుగుతోంది.కాగా ఈ ఉదయం జరిగిన కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.మొత్తం మీద ఈ ఉత్సవంలో దాదాపు 20వేలకు పైగా గుమ్మడికాయలు, 5వేలకు పైగా కొబ్బరికాయలు, సుమారు లక్షకు పైగా నిమ్మకాయలు మరియు వండిన అన్నం (కుంభం) అమ్మవారికి సాత్త్వికబలిగా సమర్పించడం జరుగుతోంది.

ఈ ఉత్సవంలో అధిక పరిమాణంలో పసుపు, కుంకుమలను అమ్మవారికి సమర్పిస్తారు. ఈ పసుపు,కుంకుమల సమర్పణకే "శాంతి ప్రక్రియ" అని పేరు. ఇక స్థానిక వ్యాపార సంఘం వారు గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, వండిన అన్నం అమ్మవారికి సాత్విక బలిగా సమర్పిస్తున్నారు.





కాగా కుంభోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు ఉదయం ప్రాత:కాల పూజల అనంతరం శ్రీ అమ్మవారికి ఆలయ అర్చకులు నవావరణపూజ, త్రిశతి, ఖడ్గమాల, అష్టోత్తర కుంకుమ పూజలను, పారాయణలను నిర్వహించారు. ఆచారాన్ని అనుసరించి ఈ పూజలన్నీ అమ్మవారికి ఏకాంతంగా జరిపించబడ్డాయి.తరువాత అమ్మవారి ఆలయంలో రజకునిచేత ప్రత్యేక ముగ్గు వేయించబడి శ్రీ చక్రం వద్ద విశేషపూజలు చేయబడ్డాయి. దీనికే రజకరంగవల్లి అని పేరు. తరువాత సాత్త్వికబలికి సిద్ధం చేయబడిన కొబ్బరికాయలు, గుమ్మడికాయలకు పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం అమ్మవారికి కొబ్బరికాయలు, గుమ్మడికాయలు సమర్పించబడ్డాయి. ఈ మొదటి విడత సాత్త్విక బలి సమర్పణకు తరువాత హరిహరరాయగోపుర ద్వారం వద్ద గల మహిషాసురమర్ధని అమ్మవారికి (కోటమ్మవారికి) ప్రత్యేక పూజాదికాలను జరిపించి సాత్త్వికబలిగా కొబ్బరికాయలు, గుమ్మడికాయలు సమర్పించబడ్డాయి. కాగా ఈ ఉత్సవాలలో భాగంగానే సాయంకాలం శ్రీమల్లికార్జునస్వామివారికి ప్రదోషకాల పూజల అనంతరం అన్నాభిషేకం జరిపించబడుతుంది. స్వామివార్ల పూజల అనంతరం అమ్మవారి ఆలయానికి ఎదురుగా సింహమండపం వద్ద వండిన అన్నం కుంభరాసిగా వేయబడుతుంది.తరువాత సంప్రదాయాన్ని అనుసరించి స్త్రీవేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతిని సమర్పించడంతో ఉత్సవంలోని ప్రధాన ఘట్టం ప్రారంభమవుతుంది. తరువాత రెండో విడత సాత్త్విక బలి సమర్పించబడుతుంది.చివరగా అమ్మవారికి ప్రత్యేక పూజలను చేసి పిండివంటలతో అమ్మవారికి మహానివేదన చేయడం జరుగుతుంది. కాగా ఈ ఉత్సవంలో భాగంగానే గ్రామదేవత అంకాళమ్మకు కూడా ఈ ఉదయం ప్రత్యేక పూజలను నిర్వహించబడ్డాయి.

# పోలీసు నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు?

రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల నష్టపోతున్న రైతులకు అండగా నిలిస్తే, పోలీసులతో నిర్బంధాలు పాతడం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ తీవ్రంగా ఖండించారు. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వెలువరిస్తున్న కాలుష్యంతో పంట పొలాలు దెబ్బతిని రైతులు కుదేలవుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని అణచివేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.

?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో రాజకీయ పెత్తందార్ల ముఠాలు సామాన్య రైతులను ప్రశ్నించనీయకుండా అడ్డుకుంటున్నాయని విమర్శించారు. రైతులకు అండగా నిలిచిన వారిపై పోలీసులను ప్రయోగించడం అప్రజాస్వామికమని ధ్వజమెత్తారు. "రాజకీయ నాయకులకు, పోలీసులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. కాలుష్య బాధితులకు నష్టపరిహారం ఇప్పించేందుకు ప్రయత్నించాలి. అది చేతకాకపోతే శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులకు సహకరించాలి కానీ, ఇలా అడ్డదారులు తొక్కితే సహించే ప్రసక్తి లేదు" అని ఆయన హెచ్చరించారు. నిర్బంధాలు పెరిగే కొద్దీ ఉద్యమం మరింత ఉధృతం అవుతుందే తప్ప ఆగిపోదని బాబా ఫక్రుద్దీన్ స్పష్టం చేశారు.

# రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !

రాజకీయాలు వేరు..అభివృద్ది వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ది వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్దితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్కికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ది కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ధంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి.

# పంచలింగాల నుంచి భైరపురం వరకు నిర్మిస్తున్న నూతన రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామం నుంచి అలంపూర్ నియోజకవర్గంలోని బైరాపురం వరకు ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన రోడ్డును ఎంపీ బస్తిపాటి నాగరాజు పరిశీలించారు..ఈ సందర్భంగా పనుల్లో నాణ్యత పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్ కు సూచించారు... అనంతరం ఎంపీ మాట్లాడుతూ పంచలింగాల నుంచి భైరపురం వరకు నిర్మిస్తున్న రహదారి ప్రధానంగా కర్నూలు జిల్లాను తెలంగాణలోని అలంపూర్ ప్రాంతంతో అనుసంధానిస్తుందన్నారు.. ఈ రోడ్డు వల్ల పంచలింగాల నుంచి అలంపూర్ వైపు వెళ్లే భక్తులకు మరియు స్థానిక వాహనదారులకు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు.. అంతే కాక ఏపీ, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయని ఆయన తెలిపారు..



# ఆత్మకూరులో"Run for జీవంబం" ""

**ఆత్మకూరు ఉత్తెజిత**









ఆత్మకూరు లో run for యవంబం నిర్వహించారు. . ఇది మామూలుగా క్రైస్తవ సమాజం కలిసి చేసే ఒక శాంతి ర్యాలీ. ఏసుక్రీస్తు సిలువ మరణం, పునరుత్థానాన్ని చాటిచెప్పడానికి, ప్రజల్లో ప్రేమ, సమాధానం గురించిన సందేశాన్ని పంచడానికి దీనిని నిర్వహిస్తారు. అన్ని చర్చిల వారు కలిసి ఒకే తాటిపైకి వచ్చి, తమ విశ్వాసాన్ని బహిరంగంగా చూపే కార్యక్రమం ఇది.

రన్ ఫర్ జీసస్" ర్యాలీ అనేది సాధారణంగా పాసింగ్ శనివారం, అంటే గుడ్ ఫ్రైడేకి, ఈస్టర్కి మధ్య రోజున జరుగుతుంది. ఇది ఒకే చర్చికి చెందిన వాళ్ళు కాదు, వేర్వేరు చర్చిల వారు అందరూ కలిసి జరుపుకునే ఒక పెద్ద కార్యక్రమం. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, ఇప్పుడు కర్ణాటక, ఒడిశా లాంటి రాష్ట్రాలకు కూడా ఇది విస్తరించింది. వేలాది మంది భక్తులు పాల్గొని, ఏసుప్రభువు పునరుత్థానాన్ని ప్రకటిస్తూ వీధుల్లో ర్యాలీ చేస్తున్నారుఅయితే శనివారం శీలం శేషు ఆత్మకూరులోని అన్ని సంఘాల పాస్టర్ల ఆధ్వర్యంలో ఆత్మకూరు లో వున్నా అన్ని సంఘాలు కలసి ఇందిరానగర్ ఎంఆ చర్చి నుండి నంద్యాల టర్నింగ్ మీదుగా ంజూస్త్ర పాలెం ఖఎఎ చర్చి మీదుగా పాత గౌడ్ సెంటర్ వరకు శాంతి ర్యాలీ చేయడం జరిగింది..అక్కడక్కడ యేసుప్రభూ చేసిన త్యాగం మరియు పునరుర్థానం వసయాలు పాస్టర్స్ వివరించడం జరిగింది.

# బైర్లుటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఅవగాహన సదస్సు

**ఆత్మకూరు ఉట్టేజిత**



బైర్లుటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. పవన్ కుమార్, డా. హర్ష ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా »»Together for Health -- Stand with Scienceµµ అనే థీమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మరియు సిబ్బంది కలిసి ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో శాస్త్రీయ దృక్పథం అవసరాన్ని వివరించారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ

## : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్

**తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 07:**



మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు స్థానిక డీఎంహెచ్వో కార్యాలయం నుండి స్విమ్స్ సర్కిల్ మీదుగా మెటర్నిటీ హాస్పిటల్ వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడమైనది .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు .

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ,ఆరోగ్యానికి మించిన సంపద లేదని ,ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని జీవనశైలి మార్చుకొని ఆనందంగా జీవించాలని కోరారు .ప్రతిరోజు వ్యాయామం చేయడం ,జంక్ ఫుడ్స్ మానడం, పరిశుభ్రత పాటించడం ,నూనెలు మసాలాలు తగ్గించడం, మితాహారం తీసుకోవడం, కూర గాయలు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం ,యోగా , ధ్యానం చేయడం వంటి ఆరోగ్య సూత్రాలు పాటించడం వల్ల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చునని తెలిపారు .ఆరోగ్యమే మహా భాగ్యం,ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదు, ఇంటివంట ఆరోగ్యానికి మంచిది, ప్రతిరోజూ వ్యాయామం చేయండి,ఆరోగ్యంగా ఉండండి, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది, ఆరోగ్యంగా ఉండండి, ఆనందంగా జీవించండి అనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ర్యాలీ అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్ వో శ్రీనివాసులు రెడ్డి , ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ చంద్రప్రకాశ్ రెడ్డి, డాక్టర్ రెడ్డిప్రసాద్, డిప్యూటీ డెమో బలరామరాజు , సి హెచ్ ఓ రత్నాకర్ , డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయపు సిబ్బంది ,సుబ్బరాజు,రామాంజనేయులు రెడ్డి, అమరనాథరెడ్డి ,అర్బన్ పరిధిలోని ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు,హెల్త్ అసిస్టెంట్లు, సెట్విన్ సంస్థ మేనేజర్ మోహనకుమార్,వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు




ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బైర్లూటి లో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందిపై జరిగిన దాడిని ఏపీ హంస ఆత్మకూరు తాలూకా పక్షాన ఖండిస్తున్నాము ఈ కార్యక్రమంలో ఏపీ హంస తాలూకా అధ్యక్షులు శ్రీ టి.కరుణాకర్ గారు ఏపీ హంస తాలూకా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ రహమతుల్లా ఖాన్ గారు ఏపీ హంస ఆత్మకూర్ తాలూకా పబ్లిసిటీ సెక్రటరీ శ్రీ నాగశేషులు గారు ఏపీ హంస వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఈసీ బ్రాస్కర్ గారు పాల్గొన్నారు

# శ్రీశైలంలో జరిగిన కుంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.. గిత్త

**ఉత్తేజిత ప్రతినిధి....నందికొట్కూర్ ఏప్రిల్ 7 శ్రీశైలంలో.**




శ్రీ మల్లికార్జున భ్రమరాంబ స్వామి ఆలయంలో జరిగిన కుంభోత్సవంలో నందికొట్కూర్ శాసనసభ్యులు గిత్త జయసూర్య టిడిపి పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు తర్తూరు రమణారెడ్డి పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# ఇన్వెస్టర్లను నిండా ముంచిన రిలయన్స్, ఎస్‌బీఐ షేర్లు..



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కిందటి వారం భారీ నష్టాల్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. భారీ కరెక్షన్‌కు గురయ్యాయి. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ స్టాక్స్ ధరలు భారీగా పెరగడం అనుమానాలకు తావిస్తుందని సెబీ ఛైర్‌పర్సన్ స్వయంగా చెప్పడం సహా ప్రాఫిట్ బుకింగ్ నేపథ్యంలో స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు భారీగా నష్టపోయారు. రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు. దీంతో స్టాక్ మార్కెట్లు గత వారం కరెక్షన్‌కు గురైన సంగతి తెలిసిందే.

**రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు.**

మరోవైపు అంతకుముందు స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్టాలకు చేరిన క్రమంలోనే ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) పాల్పడ్డారు. దీంతో పలు హెవీవెయిట్ షేర్లు కిందటి వారం భారీగా పతనమయ్యాయి. ఒక్క వారం వ్యవధిలోనే ఇన్వెస్టర్లకు భారీ నష్టం వాటిల్లింది. మార్కెట్ విలువ పరంగా భారత్‌లోని టాప్ 10 కంపెనీల్లో 5 కంపెనీల మార్కెట్ విలువనే ఏకంగా రూ. 2.23 లక్షల కోట్లు పతనమైంది. వీటిల్లో ఎక్కువగా భారత అపర కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎక్కువగా నష్టపోయింది. ఆ తర్వాత ప్రభుత్వ సంస్థలైన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నాయి. కిందటి వారం బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్ 1.99 శాతం లేదా 1475.96 పాయింట్లు పడిపోయింది. టాప్-10 కంపెనీల్లో నష్టపోయిన కంపెనీల జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంకు, ఎల్ఐసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా హిందుస్థాన్ యూనీలివర్ ఉన్నాయి. ఇదే సమయంలో మార్కెట్లు పతనమైనా.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, ఐటీసీ లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రమే అత్యధికంగా వారం వ్యవధిలో రూ. 81,763.35 కోట్ల మార్కెట్ క్యాప్ కోల్పోయింది. అంటే ఇన్వెస్టర్లు దీంట్లో పెట్టుబడులు పెట్టి ఇంత మొత్తం నష్టపోయారన్నమాట. ప్రస్తుతం ఎంక్యాప్ రూ. 19.19 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ. 63 వేల కోట్లు తగ్గి.. రూ. 5.84 లక్షల కోట్లకు దిగొచ్చింది. ఇక ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 50 వేల కోట్లు పతనమై ప్రస్తుతం రూ. 6.53 లక్షల కోట్లకు చేరింది. హిందుస్థాన్ యూనీలివర్ రూ. 21 వేల కోట్లు పడిపోయి రూ. 5.46 లక్షల కోట్లకు వచ్చింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ. 6 వేల కోట్లు తగ్గి రూ. 7.57 కోట్లకు చేరింది. వీటికి భిన్నంగా టీసీఎస్ మార్కెట్ విలువ రూ. 38 వేల కోట్లు పెరిగి రూ. 15.25 లక్షల కోట్లకు ఎంక్యాప్ చేరింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ. 11 వేల కోట్లు ఎగబాకి రూ. 6.89 లక్షల కోట్లకు చేరింది. ఐటీసీ మార్కెట్ విలువ రూ. 7 వేల కోట్లు పెరిగి రూ. 5.23 లక్షల కోట్లకు చేరింది. బ్యాంక్ మార్కెట్ క్యాప్ రూ. 4 వేల కోట్లు ఎగబాకి రూ. 11.03 లక్షల కోట్లకు చేరింది.

# కాసులు కురిపించిన స్టాక్ ఇదే.. 10 వేలకు రూ. 6 లక్షల లాభం..

స్టాక్ మార్కెట్లలో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇచ్చే స్టాక్స్ చాలానే ఉంటాయి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే వారు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని పెట్టుబడులు పెడితే మంచి లాభాలు అందుకోవచ్చు. ఇక మల్టీబ్యాగర్ స్టాక్స్ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తాయి. అలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రూ. 10 వేల పెట్టుబడిని రూ. 6 లక్షలుగా మలిచింది. మీరు పెట్టుబడులు చేస్తున్నారా? దీని కోసం స్టాక్ మార్కెట్‌ను ఎంచుకుంటున్నారా? దలాల్ స్ట్రీట్‌లో ఇన్వెస్టర్ల సంపదను ఊహించని రీతిలో పెంచిన ఎన్నో స్టాక్స్ ఉన్నాయి. సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని ఇన్వెస్ట్ చేస్తేనే లాంగ్ టర్మ్‌లో మంచి లాభాలు అందుకోవచ్చు. ఆర్థిక నిపుణుల దగ్గర నుంచి సలహాలు తీసుకొని పెట్టుబడులు పెడితేనే రిస్క్ లేకుండా రిటర్న్స్ పొందే అవకాశం ఉంటుంది. కొన్ని స్టాక్స్ ఇటీవల కొంతకాలంగా పనితీరు బాగాలేకపోయినా లాంగ్ టర్మ్‌లో మాత్రం అద్భుతమైన రిటర్న్స్ ఇచ్చిన షేర్లు ఎన్నో మనం గమనించొచ్చు. అలాంటి ఒక 500 స్టాక్ గురించి చూద్దాం. దీంట్లో చిన్న మొత్తంలో పెట్టుబడి లక్షలుగా మారింది. అదే గ్లాస్‌కోట్ లిమిటెడ్. వివిధ పరిశ్రమల కోసం ఈ కంపెనీ గ్లాస్ లైన్డ్ ఎక్విప్‌మెంట్ సహా ఫిల్టర్లు, డ్రైయర్లు వంటి వాటి తయారీలో నిమగ్నమై ఉంది. గత పదేళ్లలో ఈ స్టాక్ ఏకంగా 6 వేల శాతం రిటర్న్స్ ఇచ్చింది. ఈ క్రమంలో రూ. లక్ష పెట్టుబడిని ఈ షేరు రూ. 60 లక్షలు చేసింది. అదే రూ. 10 వేల పెట్టుబడితో కూడా రూ. 6 లక్షల రిటర్న్స్ రావడం విశేషం అని చెప్పొచ్చు. ఈ షేరు కొంతకాలంగా మాత్రం నెగెటివ్‌లో ట్రేడవుతోంది. మార్కెట్లో ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 441.45 వద్ద ఉండగా.. నెల వ్యవధిలో 14 శాతం తగ్గింది. 6 నెలల్లో 25 శాతం పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూసినట్లయితే 17 శాతానికిపైగా దిగొచ్చింది. ఏడాది కాలంలో కూడా 15 శాతం పతనమైంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 3.01 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 698.40 కాగా.. కనిష్ట ధర రూ. 436.80 వద్ద ఉంది. ఆగ్రోకెమికల్స్, స్పెషాలిటీ కెమికల్స్, డైస్, పిగ్మెంట్స్, ఏపీఐ, ఫార్మాష్యూటికల్ ఇండస్ట్రీస్ వంటి రంగాల్లో ఈ కంపెనీ కస్టమర్లు ఉన్నారు. ఇక షేర్‌హోల్డింగ్ ప్యాటర్న్ ప్రకారం ఎక్స్ఛేంజీల్లో ఉన్న సమాచారం మేరకు ప్రమోటర్ల దగ్గరే అత్యధికంగా 67 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్ల వద్ద మిగతా 33 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్లలో మ్యూచువల్ ఫండ్ల వాటా 3.9 శాతం కాగా.. ఫారెన్ ఇన్వెస్టర్ల వాటా 4 శాతంగా ఉంది. ఇక 2023 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 11 శాతం పెరిగి రూ. 239 కోట్లుగా నమోదైంది. ఇక నికర లాభం 12 శాతం ఎగబాకి రూ. 28.7 కోట్లకు చేరింది. ప్రస్తుతానికి ఈ స్టాక్ టార్గెట్ ప్రైస్‌ను బ్రోకరేజీ సంస్థలు పెంచుతున్నాయి.



# స్పెషల్ స్కీమ్ తెచ్చిన బ్యాంక్.. వారికి అత్యధికంగా 9 శాతం వడ్డీ..



**అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి.**

కొంతకాలంగా చాలా బ్యాంకులు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు ఎక్కువ వడ్డీ అందిస్తుంటే.. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇంకా ఎక్కువ వడ్డీనే ఆఫర్ చేస్తుండటం గమనించొచ్చు. ఇప్పుడు ఒక స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ స్పెషల్ డిపాజిట్ తీసుకురాగా.. దీనిపైనే అధిక వడ్డీ వస్తోంది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2022 మార్చి నుంచి 2023 మే వరకు దాదాపు సంవత్సర కాలంలోనే రెపో రేట్లను భారీగా పెంచుకుంటూ పోయింది. అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి. ఇంకా స్పెషల్ స్కీమ్స్‌పై అంతకుమించి వడ్డీ పొందొచ్చు. మరోవైపు సాధారణ ప్రజలతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు ఎక్కువ వడ్డీ వస్తుంది. చాలా బ్యాంకుల్లో ఇది వారితో పోలిస్తే 50 బేసిస్ పాయింట్లు ఎక్కువే ఉంటుంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 15 నెలల కాలపరిమితితో ఒక ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిపై రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందిస్తుండగా.. అదే సీనియర్ సిటిజెన్లకు అయితే మరో 50 బేసిస్ పాయింట్లు ఎక్కువ చేసి 9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు బ్యాంక్ తాజాగా అధికారిక ప్రకటనలో వెల్లడించింది. రూ. 2 కోట్ల లోపు డిపాజిట్లపై ఇది వర్తిస్తుంది. స్వల్పకాలంలో డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆశించే వారి కోసం ఈ స్కీమ్ తీసుకొచ్చినట్లు బ్యాంక్ స్పష్టం చేసింది.

రూ. లక్ష డిపాజిట్ చేస్తే..

ఇక 15 నెలల వ్యవధిపై రూ. లక్ష డిపాజిట్ చేస్తే రెగ్యులర్ సిటిజెన్లకు 8.50 శాతం వడ్డీ రేటు ప్రకారం రూ. 10,253 వడ్డీ పొందుతారు. మొతం చేతికి 15 నెలల్లో రూ. 1,10,253 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే.. 9 శాతం వడ్డీ ప్రకారం 15 నెలల్లో రూ. లక్ష డిపాజిట్‌పై రూ.10,853 వడ్డీ అందుతుంది. చేతికి మొత్తం రూ. 1,10,853 వస్తుంది.ప్లాటినా డిపాజిట్‌పై సీనియర్ సిటిజెన్లకు 9.20 శాతం వడ్డీ కింద రూ. 11,093 వడ్డీ వస్తుంది. 15 నెలల్లోనే లక్ష డిపాజిట్‌ను రూ. 1,11,093 చేసింది.



# యువరాణి కేట్ మిడిల్టన్ అదృశ్యం..

బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కొద్దిరోజులుగా బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు. దాంతో ఆమె చుట్టూ ఎన్నో కథనాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో ఆ ఊహాగానాలు మరింత బలపడ్డాయి. ఈ క్రమంలో విలియం వివాహేతర సంబంధంపై కథనాలు వైరల్‌గా మారాయి. కథనాల ప్రకారం.. బ్రిటన్ రాజవర్గాలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న కుటుంబంలో జన్మించిన సారా రోజ్ హాంఢ్బరీతో అఫైర్ పెట్టుకున్నారు. బ్రిటన్ రాజకుటుంబంలో జరుగుతున్న పరిణామాలు వారి అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత కొద్ది రోజులుగా యువరాణి కేట్ మిడిల్టన్ బయట ప్రపంచానికి కనిపించడం లేదు. ఆమె అదృశ్యంపై రోజుకో ప్రచారం తెరపైకి వస్తోంది. పొత్తి కడుపులో సమస్యకు శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో ప్రకటించింది. ప్రస్తుతం ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారని, త్వరలోనే విధుల్లో పాల్గొంటారని తెలిపింది. కానీ, ఆమె బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆమె కోమాలో ఉన్నారని, మరొకరితో యువరాజు విలియం ప్రేమాయణం నడుపుతుండటమే అందుకు కారణమని.. ఇలా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో అవి మరింత తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో లండన్‌లోని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికాకు చెందిన న్యూయార్క్ పోస్ట్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. కేట్ మిడిల్టన్ వ్యవహారాలను చక్కబెట్టే చాలా మంది సీనియర్ సిబ్బందికి కొన్ని రోజులుగా ఆమె వివరాలేమీ తెలియడం లేదు. వాళ్లెవరూ ఇటీవల ఆమెను చూసిన, మాట్లాడిన సందర్భాలు లేవు. కెన్సింగ్టన్ ప్యాలెస్ ప్రకటన వచ్చే వరకు ఆమె సర్జరీ గురించీ వారికి తెలియదు. అసలేం జరుగుతుందో కొంత మందికి మాత్రమే తెలుసు. వారు మాత్రం నోరు విప్పడం లేదని, దీంతో అంతా అయోమయంగా ఉందని.. ఆందోళనకు గురిచేస్తోందని వారు అన్నట్టు న్యూయార్క్ పోస్ట్ కథనం తెలిపింది. కింగ్ ఛార్లెస్, ఆయన సతీమణి క్యామిల్లా మాత్రమే కేట్‌ను కలుస్తున్నా రని, ఆమె ఆరోగ్య పరిస్థితిని చాలా రహస్యంగా ఉంచుతున్నారని చెప్పినట్టు పేర్కొంది. మరోవైపు, ఆమె త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని అధికారిక వర్గాల ద్వారా తమకు సమాచారం ఉందని 'ది సండే టైమ్స్' వెల్లడించింది. ఆ సమయంలోనే తన ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ఆమె పంచుకునే అవకాశం ఉందని తెలిపింది. రాజకుటుంబం త్వరలో ఆమె ఫొటోను కూడా విడుదల చేయనున్నట్లు తెలు స్తోందని పేర్కొంది. తన విషయంలో వస్తున్న వదంతులు, ఊహాగానాలను పట్టించుకోకుండా ప్రస్తుతం కోలుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పింది. కేట్ లేదా విలియం తన వైద్య రికార్డులను బయటపెట్టాలనుకోవడం లేదని తెలిపింది.

# క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కి డ్యాన్స్ ఇరగదీసిన టీచర్..

తమ టీచర్ పుట్టిన రోజు కావడంతో పిల్లలు ఆమెను సర్‌ప్రైజ్ చేశారు. వేడుకలను నిర్వహించడంతో ఆమె చాలా సంతోషించింది. ఈ ఆనందంలో ఓ పాటకు పాదం కదిపింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తరగతి గదిలో ఓ టీచర్ ఐటమ్ సాంగ్‌కు డాన్స్ ఇరగదీసింది. టీచర్ డ్యాన్సు చేస్తుంటే.. విద్యార్థులు చప్పట్లు కొడుతూ ఆమెను ప్రోత్సహిస్తున్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ సినిమా బంటీ ఔర్ బబ్లీలో ఐశ్వర్య రాయ్ డ్యాన్సుచేసిన 'కజ్‌రారే' పాటకు టీచర్ నృత్యం చేస్తుండగా విద్యార్థులు ఆమెను ప్రోత్సహిస్తున్నారు. మధ్యలో ఆమె ఓ విద్యార్థి నుంచి ఎర్రటి దుపట్టాను తీసుకొని మరింత హుషారుగా డాన్స్ చేశారు. క్లాసులో పిల్లలు తమ టీచర్ పుట్టినరోజు జరుపుతున్న సందర్భంగా ఆమె ఈ నృత్యం చేసినట్లు తెలుస్తోంది. క్లాస్‌రూమ్ లోని బ్లాక్‌బోర్డ్‌పై 'హ్యాపీ బర్త్‌డే రష్మీ మేడమ్' అని రాసి ఉన్నట్లుగా వీడియోలో కనిపిస్తుంది. ఈ వీడియోను ఎక్స్‌లో పోస్టు చేయడంతో నెటిజన్లు మాత్రం భిన్నంగా స్పందిస్తున్నారు. ఓ నెటిజన్ స్పందిస్తూ 'సంప్రదాయాలు, విలువలకు ప్రాధాన్యమిచ్చే మన దేశంలో టీచర్ ఇలా క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కు డాన్స్ చేయడం సరికాదు' అని పోస్ట్ పెట్టాడు. మరొకరు మాత్రం ఇతరులు సంతోషంగా ఉంటే కొందరు చూడలేరని, ఆమె ఆనందంలో డ్యాన్స్ చేస్తుంది.. టీచర్ అయినంత మాత్రాన ఆమెకు డ్యాన్స్ చేసే అర్హత లేదా? అమ్మాయిలు చేసే ప్రతీ పనికి తీర్పులు ఇవ్వడమే ఇక్కడి వారి పని' అని మండిపడ్డారు. మరికొందరు స్పందిస్తూ ప్రజలు విశాల భావంతో ఉండాలని అభిప్రాయపడ్డారు. 2023 డిసెంబర్‌లో ప్రముఖ గజల్ పాట గులాబీ షరారాపై టీచర్ కాజల్ అసుదానీ తన విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న వీడియో వైరల్ అయింది.

# 58 ఏళ్ల వయసులో బిడ్డకు జన్మనిచ్చిన సిద్ధూ మూసేవాలా తల్లి



కాంగ్రెస్ నాయకుడు, పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా 2022 మే 29న హత్యకు గురయ్యాడు. ముఠాల మధ్య జరిగిన ఆధిపత్య పోరే ఆయన హత్యకు కారణమైనట్టు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. అయితే, అప్పట్లో ఈ హత్య దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. పెద్ద ఎత్తున సిద్ధూ మద్దతుదారులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. అయితే, ఒక్కడే కొడుకు కావడంతో మూసేవాలా తల్లిదండ్రులు.. ఎంతో కలత చెందారు. మళ్లీ తమ కొడుకు పట్టాలని కోరుకున్నారు. దాదాపు రెండేళ్ల కిందట దుండుగులు జరిపిన కాల్పుల్లో పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. స్నేహితులతో కలిసి కారులో వెళుతున్న సిద్ధూపై ప్రత్యర్థులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో సిద్ధూ అక్కడికక్కడే చనిపోయాడు. పంజాబ్‌తో పాటు దేశ విదేశాల్లో అభిమానులను సంపాదించుకున్న గాయకుడి హత్య అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆయన అభిమానులు వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి.. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిద్ధూ మూసేవాలా అలియాస్ శుభ్ దీప్ సింగ్ మళ్లీ పుట్టాడు. అవును 58ఏళ్ల వయసులో అతడి తల్లి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఒక్కగానొక్క కొడుకు హత్యకు గురవడంతో సిద్ధూ తల్లి 58 ఏళ్ల చరణ్ కౌర్ సాహసం చేశారు. ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చి.. బిడ్డను కన్నారు. ఈ విషయాన్ని సిద్ధూ తండ్రి బాల్కౌర్ సింగ్.. సోషల్ మీడియాలో తెలియజేశారు. ఒడిలో పసికందుతో బాల్కౌర్ సింగ్ పోస్టు చేసిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దేవుడి దయ, సిద్ధూ అభిమానుల ఆశీస్సులు, శ్రేయోభిలాషుల దీవెనలతో తమకు కొడుకు పుట్టాడని తన ఇన్ స్టాలో పోస్ట్ చేశారు. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. సిద్ధూ మూసేవాలా ఫొటో పక్కన ఒడిలో బాబుతో ఉన్న ఈ ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై సిద్ధూ అభిమానులు స్పందిస్తూ సంతోషంగా కామెంట్లు పెడుతున్నారు. సిద్ధూ భాయ్ మళ్లీ వచ్చాడంటూ సంబరపడిపోతున్నారు. ఇక, సిద్ధూ మూసేవాలా హత్య వెనుక కెనడాకు చెందిన గ్యాంగ్‌స్టర్ ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ముఠాల మధ్య ఉన్న శత్రుత్వమే దీనికి కారణమని పేర్కొన్నారు. గన్ కల్చర్, వివాదాస్పద సాహిత్యం, మతపరమైన మనోభావాలను కించపరచడం వంటి విమర్శలను సిద్ధూ ఎదుర్కొన్నాడు, ముఖ్యంగా సిక్కుల్లో గౌరవనీయమైన వ్యక్తి మై భాగో గురించి చేసిన వ్యాఖ్యలతో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొన్నారు.

# గుజరాత్ యూనివర్సిటీలో మూక దాడి..

గుజరాత్ విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి విదేశీ విద్యార్థులపై ఓ గుంపు దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలు కాగా.. వీరిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. దాడి ఘటనపై గుజరాత్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఆ రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ కావడంతో యూనివర్సిటీలో మసీదు లేకపోవడం వల్ల వీరంతా ఓ చోట చేరి నమాజ్ చేసుకుంటున్నారు. గుజరాత్ విశ్వవిద్యాలయంలోని హాస్టల్‌లో మూక దాడి చోటుచేసుకుంది. ఈ దాడిలో ఐదుగురు విదేశీ విద్యార్థులు గాయపడ్డారు. శనివారం రాత్రి ఆఫ్రికా దేశాలు, అఫ్గనిస్థాన్‌బీ ఉజ్బెకిస్థాన్ చెందిన విద్యార్థులు నమాజ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది.

ఈ ఘటనపై స్పందించిన గుజరాత్ హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. దర్యాప్తు పారదర్శకంగా సాగాలని, వీలైనంత త్వరగా నిందితులను అరెస్ట్ చేయాలని సూచించారు. అఫ్గన్ విద్యార్థి ఒకరు మాట్లాడుతూ... యూనివర్సిటీ ప్రాంగణంలో మసీదు లేకపోవడంతో హాస్టల్‌లో మేమంతా చేరి నమాజ్ చేసుకుంటున్నామని చెప్పాడు. ఇంతలోనే కర్రలు, కత్తులతో ఓ గుంపు మాపై దాడి చేసి, ధ్వంసం చేసిందని ఆరోపించాడు.

హాస్టల్ వద్ద సెక్యూరిటీ ఆ గుంపును ఆపడానికి ప్రయత్నించి విఫలమయ్యారని తెలిపాడు. హాస్టల్‌లో నమాజ్ చేసుకోడానికి ఎవరు అనుమతించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ముస్లింలకు వ్యతిరేకంగా నినాదాలు చేసినట్టు చెప్పారు.' గదుల్లో ఉన్నవారిపై దాడిచేసి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, బైక్‌లను ధ్వంసం చేశారు' అని మరో విద్యార్థి వాపోయాడు. ఈ ఘటనలో మొత్తం ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు ఆఫ్రికా దేశీయులు, అఫ్గన్, శ్రీలంక, తుర్క్‌మెనిస్థాన్ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. ఘటన జరిగిన అరగంట తర్వాత పోలీసులు వచ్చారని, వారిని చూసి అల్లరి మూక పారిపోయిందన్నారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్పించి, ఆయా దేశాల రాయబార కార్యాలయాలకు సమాచారం ఇచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధ్వంసమైన బైక్‌లు, ల్యాప్‌టాప్‌లు, చిందరవందరగా ఉన్న గదులు వీడియోల్లో కనిపిస్తోంది. అంతేకాదు, విదేశీ విద్యార్థులపై కొందరు రాళ్లు రువ్వుతూ, నోటికొచ్చినట్టు బూతులు మాట్లాడుతున్నారు. భయపడిపోతున్న విదేశీ విద్యార్థులు.. ఇది ఆమోదయోగ్యం కాదని భయంతో పరుగులు పెడుతుండటం వీడియోల్లో రికార్డయ్యింది. ఈ ఘటనపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు.

ఈ ఘటనపై ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఇది చాలా సిగ్గుచేటు.. ముస్లింలు తమ మతాన్ని శాంతియుతంగా ఆచరించినప్పుడే మీ భక్తి, మతపరమైన నినాదాలు బయటకు వస్తాయి. ముస్లింలను చూడగానే మీకు చెప్పలేనంత కోపం వచ్చినప్పుడు. సామూహిక రాడికలైజేషన్ కాకపోతే ఇది ఏమిటి? ఇది అమిత్ షా.. నరేంద్ర మోదీ సొంత రాష్ట్రంలో జరిగింది.. బలమైన సందేశం పంపడానికి వారు జోక్యం చేసుకుంటారా? నాకు ఊపిరి ఆడటం లేదు..ముస్లింల పట్ల వ్యతిరేకత, ద్వేషం భారతదేశం సద్భావనను నాశనం చేస్తోంది' అని ఆయన ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు.



# హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి



**ఇరాన్‌పై తీవ్రపదజాలంతో విమర్శలు**

**లేదంటే సర్వనాశనం చేస్తాని ట్రంప్ వార్నింగ్**

**లెక్కచేయకుండా ప్రతిదాడులకు దిగుతోన్న ఇరాన్**

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై బూతులతో రెచ్చిపోయారు.

తాను ఎంతగా హెచ్చరించినా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ తెరవకపోవడంతో ట్రంప్ తీవ్ర ఆవేశానికి లోనయ్యారు. ఈ సందర్భంగా తన సోషల్ మీడియా అకౌంట్ ట్రూత్ వేదికగా ఇరాన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు. హోర్ముజ్ జలసంధిని తెరవకుంటే ఇరాన్‌పై భీకర దాడులు తప్పవని హెచ్చరించారు.

మంగళవారం పవర్ ప్లాంట్ డే. బ్రిడ్జి డే. అన్నీ కలిపి ఇరాన్‌లోనే జరుగుతాయి. దీనికేదీ సాటిరాదు. హోర్ముజ్ జలసంధిని తెరవండి. లేకుంటే ఇరాన్‌లో కాదు. నరకంలో ఉన్నట్లే. చూస్తూ ఉండండి. అల్లాను ప్రార్థించండి అంటూ ట్రంప్ పేర్కొన్నాడు. అంతేకాదు.. ఇందుకోసం రాయలేని రీతిలో బూతు పదాల్ని వాడాడు. హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాల్సిందే అని ఇరాన్‌కు ఇప్పటికే ట్రంప్ హెచ్చరిక జారీ చేసిన సంగతి తెలిసిందే. తాను చెప్పినట్లు చేయకపోతే ఇరాన్‌లోని బ్రిడ్జిలు, పవర్ ప్లాంట్లపై దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. తీవ్రంగా గాయపడిన తమ ఎఫ్-15 యుద్ధ విమాన సిబ్బందిని ఇరాన్‌లోని పర్వత ప్రాంతాల నుంచి రక్షించామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. పగటిపూటే.. దాదాపు ఏడు గంటలపాటు శ్రమించి ఈ రెస్క్యూ ఆపరేషన్ చేశామన్నారు. పౌరులకు, విమానాలకు ఎక్కువ ప్రమాదం ఉండే ఇలాంటి ఆపరేషన్ చాలా అరుదని చెప్పారు. అయితే, ట్రంప్ హెచ్చరికను ఇరాన్ తేలికగా తీసుకుంది. మరోవైపు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తున్నాయి. ఇరాన్ కూడా కువైట్, బహ్రెయిన్‌లోని చమురు కేంద్రాలపై దాడులు చేస్తోంది. అలాగే, తమ దేశంలోని పౌర కేంద్రాలపై దాడులు చేస్తే తాము కూడా మరింత బలంగా దాడి చేస్తామని ఇరాన్న ఇప్పటికే హెచ్చరించింది. ఇంకోవైపు ఇజ్రాయెల్ దళాలు లెబనాన్ రాజధాని అయిన బీరుట్‌పై దాడులు చేస్తున్నాయి. అలాగే, ఆదివారం అమెరికాకు చెందిన యుద్ధ విమానాల్ని కూల్చివేశామని ఇరాన్ తెలిపింది. సీ-130 అనే రెండు రవాణా విమానాల్ని, రెండు బ్లాక్ హ్యాక్ అనే హెలికాప్టర్లను కూల్చినట్లు తెలిపింది. మరోవైపు అణు ఆధారిత విద్యుత్ క్షేత్రాలపై దాడుల వల్ల తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సివస్తుందని ఇరాన్ ఆందోళన వ్యక్తం చేసింది. రేడియో ధార్మిక పదార్థాలు భూ, జలాలు, వాతావరణంలోకి విడుదలయితే ఇరాన్‌తో పాటు ఇరాన్ ఆవల కూడా మానవ, పర్యావరణ విపత్తులకు దారితీయవచ్చునని పేర్కొంది. అందువల్ల అమెరికా, ఇజ్రాయిల్ తమ దేశంలోని అణు విద్యుత్ స్థావరాలను లక్ష్యం చేసుకొని చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించాల్సిందిగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియా గుటెర్రెస్‌కు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఒక లేఖ రాశారు. ఈ లేఖను ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఇరాన్‌లో పనిచేస్తున్న ఏకైక అణు విద్యుత్ ప్లాంటుపై పదే పదే జరుగుతున్న దాడులు పశ్చిమాసియాలో మానవ, పర్యావరణ ప్రమాదాలకు దారితీస్తాయని అరాగ్చీ హెచ్చరించారు. బుషెహర్ స్థావరంపై జరుగుతున్న దాడులను సహించలేని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. రేడియో ధార్మిక పదార్థాలు కలుషితమైతే ఇరాన్ సరిహద్దులకు ఆవల కూడా తీవ్ర పరిణామాలు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. బుషెహర్ ఎ÷-లాంటుపై నాలుగుసార్లు దాడి జరిగిందని సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్ ద్వారా ఆయన తెలియజేశారు. రేడియో ధార్మిక పదార్థాలు విడుదలైన పక్షంలో టెహ్రాన్ కంటే గల్ఫ్ సహకార మండలి సభ్య దేశాలకే ముప్పు ఎక్కువ అని చెప్పారు. ఇరాన్ యుద్ధం కారణంగా పెరుగుతున్న చమురు ధరలతో లాభాలు దండుకుంటున్న ఇంధన కంపెనీలపై పన్నులు విధించాలని ఐదు యూరోపియన్ దేశాల ఆర్థిక మంత్రులు సూచించారు. ఈ మేరకు జర్మనీ, ఇటలీ, స్పెయిన్, పోర్చుగల్, ఆస్ట్రియా దేశాల ఆర్థిక మంత్రులు ఈయూ కమిషన్‌కు ఓ లేఖ రాశారు. 'మనమంతా సంఘటితంగానే ఉన్నామని, చర్య తీసుకునేందుకు సిద్ధమేనని సంకేతం పంపడానికి ఇలాంటివి అవసరం' అని వారు అభిప్రాయపడ్డారు. చమురు కంపెనీలపై భారీగా పన్నులు విధించడం ద్వారా సామాన్య ప్రజలపై భారం తగ్గుతుందని వారు తెలిపారు. దక్షిణ లెబనాన్‌లో ఐరాస శాంతి పరిరక్షక కేంద్ర కార్యాలయానికి చెందిన 17 నిఘా కెమేరాలను ఇజ్రాయిల్ ధ్వంసం చేసింది. కోస్తా ప్రాంతంలోని నఖురా పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ కెమేరాలను ఇజ్రాయిల్ దళాలు ధ్వంసం చేశాయని లెబనాన్‌లో ఐరాస తాత్కాలిక దళాల (యునిఫిల్) ప్రతినిధి కండిస్ అర్డియల్ తెలిపారు. పట్టణంలో తిష్ట వేసిన ఇజ్రాయిల్ సేనలు అక్కడి భవనాలను పెద్ద సంఖ్యలో నేలమట్టం చేశారని ఆమె అన్నారు.

# సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే !



పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది. ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్రబాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్లు ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజవాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300-

350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధం గా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో

50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అందువల్ల సహజ వాయువు విషయంలో ఒత్తిడి పెంచితే కేంద్రం దిగిరాక తప్పదు. ప్రజలు కూడా ఆందోళనలకు దిగితే తప్ప రాష్ట్రానికి చురుకు పుట్టదు.

# చంద్రబాబు చేతిలో ఐదూళ్ల భవిష్యత్



**భద్రాచలం అభివృద్ధికి ఐదూళ్లే ముఖ్యం**

**మౌనంగా ఐదు మండలాలను కలుపుకున్న బాబు**

**మంత్రి తుమ్మల లేఖతో మరోమారు తెరపైకి సమస్య**

భద్రాచలం: భద్రాచలం అభివృద్ధికి, నీటి మునక గండం నుంచి బయటపడడానికి ఇప్పుడు ఐదూళ్లు అవసరం గతంలో విభజన తరవాత ఏకపక్ష నిర్ణయంతో ఐదు మండలాలను ఎపిలో కలిపారు. భద్రాచలానికి ఆనుకొని ఉన్న 5 గ్రామాలను ఏపీ నుంచి వేరుచేసి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరుతోంది. గత కొన్నేళ్లుగా ఈ విషయంలో కేంద్రం నాన్చివేత ధోరణి అవలంబిస్తోంది. ఎపి ప్రభుత్వం కూడా అదే వైఖరితో ఉంది. ఐదు మండలాలను కలపడం వల్లనే పోలవరం సాధ్యం అయ్యిందని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఈ విషయంలో పట్టువిడుపులు ప్రకటించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి తనకు ముఖ్యమని ప్రకటించిన చంద్రబాబు ఈ విషయంలో మాత్రం పెదవి విప్పడం లేదు. చంద్రబాబు తలచకుంటే ఈ సమస్య చిటికెలో పరిష్కారం అవుతుంది. పరిపాలన సౌలభ్యం కోసం ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేసి గిరిజనుల ఇబ్బందులు తొలగించాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కలిపిన యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలు పరిపాలనపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను పదేపదే కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. తెలంగాణలోని రెండు భాగాల మధ్య ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాయి. మిగిలిన సరిహద్దులు గోదావరి నది, రిజర్వు ఫారెస్టు ప్రాంతాలతో చుట్టుముట్టు ఉన్నాయి. దీంతో పరిపాలనపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామ పంచాయతీలకు పోలవరం ముంపు సమస్యతో ఎలాంటి సంబంధం లేదు. కానీ పరిపాలన, జీవనోపాధి, ప్రజాసేవల కోసం ఆ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే పూర్తిగా ఆధారపడి ఉన్నారు. ఏపీలో కొనసాగటం వల్ల గత 12 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామాల్లోని గిరిజనులు తమ ఊళ్లను తెలంగాణలోనే కలపాలని ఎప్పటి నుంచో కోరుతున్నా, కేంద్రం కానీ, ఎపి కానీ పట్టించుకోవడం లేదు. ఇక, ఆ గ్రామాల ప్రజలు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 282 కిమీల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకోసం 8 గంటల సమయం పడుతుందని పేర్కొంటున్నారు. మరోపక్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రం కేవలం 40 కిమీల దూరంలో ఉన్నదని, గంటలో జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చు. ప్రస్తుత సరిహద్దుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, అవసరమైన సరుకులు తరలించేటప్పుడు తరుచుగా తనిఖీలు, అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతం ఛత్తీస్‌గఢ్- ఒడిసా రాష్ట్రాలకు సమీపంలో ఉండటంతో పోలీసింగ్, శాంతిభద్రతల సమస్యలు కూడా తలెత్తుతున్నదని ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం తెలంగాణలో ఉండగా,ఈ ఆలయానికి సంబంధించిన కొన్ని భూ ములు ప్రస్తుతం పురుషోత్తపట్నం ప్రాంతంలో ఉన్నాయి. ఈ దేవాలయ భూముల విషయంలో గతంలో అక్కడికి వెళ్లిన మహిళా ఇవోపై దాడి జరిగింది. ఇది శాంతిభద్రతల సమస్యగా మారింది. దేవాలయ నిర్వహణ సులభంగా ఉండేందుకు ఈ భూభాగాలను తిరిగి తెలంగాణలో కలపటం అత్యవసరం కూడా. ఈ భౌగోళిక సమస్య కొనసాగితే భద్రాచలం దేవాలయం అభివృద్ధి ప్రణాళికకు ఆటంకం ఏర్పడుతుందని ప్రభుత్వ వర్గాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాక, ఆ ఐదు గ్రామాలు ఐదో షెడ్యూలులో ఉండటంతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గిరిజనులకు అందటం లేదని గిరిజన నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఐదు గ్రామ పంచాయతీలు, 19 రెవెన్యూ గ్రామాలు తిరిగి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి కలపాల్సిన అసవరం ఉఎంతైనా ఉందని. కేంద్ర మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి జరగబోతతున్నాయి. ఈ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇప్పుడే నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి ఆయన ఓ లేఖ రాశారు. ఆ ఐదు గ్రామాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకే ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని ఆ లేఖలో పేర్కొన్నారు.




# ఒంటిమిట్టలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

## వైభవంగా పుష్పయాగం నిర్వహణ

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ముంగింపుదశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా నిర్వహించిన పుష్పయాగం అత్యంత వైభవంగా సాగింది. ఆదివారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం భక్తి భరితంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, ఆలయ శుద్ధి, నిత్యారాధనలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం వైభవంగా ప్రారంభమైంది. తులసీదళాలు, మల్లెలు, రోజాలు, చామంతులు, గన్నేరు, సంపంగి, మొగలి దళం వంటి పుష్పాలు, పత్రాలతో స్వామి, అమ్మవారికి పుష్పనీరాజనం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి సుమారు 3 టన్నుల పుష్పాలు విరాళంగా అందాయి. ప్రకృతి వైపరీత్యాలు తొలగి భక్తులు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థిస్తూ, భూమాతను ప్రసన్నం చేసుకునేందుకు పుష్పయాగం నిర్వహిస్తారు. అలాగే నిత్యకైంకర్యాలలో తెలియక జరిగిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా ఈ యాగాన్ని చేస్తారని అర్చకులు తెలిపారు. ఈ యాగం ద్వారా దోషాలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు సదాశివ రావు, డిప్యూటీ ఈవో ప్రశాంతి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# డబ్బు సంపాదించాలనుకుంటున్నారా..




డబ్బు సంపాదించడం చాలా ముఖ్యం. కానీ, అందరూ ఇలా చేయలేరు. దీనికోసం సీక్రెట్స్ పాటించొచ్చు. అవేంటో తెలుసుకోండి. డబ్బు ఉంటే ఏ తప్పులు చేసినా పట్టించుకోరు. డబ్బుకి లోకం దాసోహం. అందుకే, చాలా మంది డబ్బు సంపాదించాలనుకుంటారు. ఇది ఆలోచనలో ఉంటుంది. కానీ, ప్రయత్నాల్లో ఉండదు. అలాంటి వారు కొన్ని టిప్స్ ఫాలో అయితే ఈజీగా మనీని సంపాదించొచ్చు. ధనవంతులు అవ్వాలంటే కొన్ని ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.


పెట్టుబడులు..డబ్బు సంపాదించాలంటే ముందుగా వచ్చే డబ్బుని కొన్ని చోట్ల పెట్టుబడులు పెట్టాలి. ఇలా పెడుతుంటే రోజులు మారే కొద్దీ మీ డబ్బు రెట్టింపు అవుతుంది. అయితే, అవి జెన్యూన్ అవునో కాదో తెలుసుకోండి. లేకపోతే మోసపోయే ప్రమాదముంది. అప్‌డేట్ అవ్వడం.. అదే విధంగా ముందుగా ప్రభుత్వాలు ఇచ్చే స్కీమ్స్, కొత్తగా వచ్చే మార్కెట్ అప్ డేట్స్ గురించి తెలుసుకోవాలి. కొన్ని సంస్థలు తక్కువ వ్యవధిలోనే మీ డబ్బుకి ఎక్కువ డబ్బుని కలిపి అదనంగా ఇస్తారు. వాటి గురించి తెలుసుకోవడానికి బిజినెస్ ఎక్స్‌పర్ట్స్‌ని అడిగి తెలుసుకోండి. వీటి వల్ల మీకు చాలా వరకూ అవగాహన వస్తుంది.

స్మార్ట్ వర్క్.. అందరికీ ఉండేది ఒకే సమయం. కానీ, దానిని విభజించుకునే పద్ధతి వేరుగా ఉంటుంది. డబ్బు సంపాదించే వారు హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కి ఇంపార్టెన్స్ ఇస్తారు. తమ డబ్బుని త్వరగా పెంచుకునేందుకు మార్గాలను అన్వేశిస్తారు. అదే విధంగా, మనీ మేనేజ్‌మెంట్, ట్యాక్సేషన్, ఇన్వెస్ట్‌మెంట్ పద్ధతులు ఇలా ఒక్కో విషయం గురించి ఆలోచించి అలా పెట్టుబడులు పెట్టి డబ్బు సంపాదిస్తారు.


చివరిగా.. డబ్బు సంపాదించడం ముఖ్యమే. కానీ, అందుకోసం ఎలా అయినా డబ్బు సంపాదించడం కాకుండా సరైన పద్ధతిలో డబ్బు సంపాదించాలి. అదే విధంగా ఈ వేటలో పడి మీ కుటుంబంతో గడిపే విలువైన సమయాన్ని దూరం చేసుకోవద్దు. అన్ని ఆస్వాదిస్తూనే మీ డబ్బుని పెంచుకునే ప్రయత్నం చేయండి. ఆల్ ది బెస్ట్











# ఈ వ్యాయామాలు చేస్తే.. మీ చేతులు నాజూగ్గా మారతాయి..!



కొంతమంది చేతులు లావుగా ఉంటాయి. వీళ్లు స్లీవ్‌లెస్ వేసుకోవడానికి అంతగా ఇష్టపడరు. చేతులను నాజూగ్గా మార్చడానికి కొన్ని వ్యాయామాలు సహాయపడతాయి. చాలామంది అమ్మాయిలు, మహిళలు.. స్లీవ్‌లెస్, షార్ట్‌హ్యాండ్స్ ఉన్న టాప్స్ వేసుకోవడానికి వెనకాడుతూ ఉంటారు. ఎందుకంటే వారి చేతులు బాగా లావుగా ఉండడమే. చాలామందికి మోచేతికి పైన కొవ్వు పేరుకుని చేతులు వదులుగా కనిపిస్తుంటాయి. దీనితో వాటిని కవర్ చేసుకోవడానికి.. లాంగ్ హ్యాండ్స్ ఉన్న డ్రెసెస్ మాత్రమే వేసుకుంటూ ఉంటారు.. స్లీవ్‌లెస్, షార్ట్‌హ్యాండ్స్ వేసుకోవడానికి ఎబ్బెట్టుగా ఫీల్ అవుతాయి. అయితే.. లావుగా ఉన్న చేతులను కొన్ని వర్కవుట్స్‌తో నాజూకుగా మార్చుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. పుషప్స్... నేలమీద బోర్లా పడుకోవాలి. రెండు చేతులను దూరంగా, అరచేతులు భూమికి ఆనేలా ఉంచాలి. అలాగే పాదాలను మునివేళ్లపై ఉంచి శరీరాన్ని అంతటినీ నెమ్మదిగా పైకిలేపి తిరిగి యథాస్థానానికి తేవాలి. ఛాతీ నుంచి మోకాళ్లవరకు భూమికి నెమ్మదిగా తాకేలా చేయాలి. తిరిగి వెంటనే శరీరాన్ని అరచేతులపై బ్యాలెన్స్ చేసుకుంటూ పైకి లేపాలి. ఈ వ్యాయామాన్ని కొత్తగా మొదలుపెట్టేవారు అయిదు నుంచి పదిసార్లు చేస్తే చాలు. ఇలా పుషప్స్ చేయడం ద్వారా చేతులు, భుజాల్లోని కండరాలు బలపడతాయి. చేతులలో కొవ్వు కరుగుతుంది. ఛాతీ, భుజాలు, కాళ్ల కండరాలతోపాటు నడుమునీ దృఢంగా చేస్తుందట. కాబట్టి, వారంలో కనీసం మూడు, నాలుగు రోజులు ఇవి చేయడం మంచిదని నిపుణులు అంటున్నారు.

బైసప్ కర్ల్స్.. చేతులలో కొవ్వు కరిగించడానికి.. 5 నుంచి 15 కేజీల మధ్య మీరు ఎత్తగలిగే వెయిట్ తీసుకోండి. వెన్నుని నిటారుగా ఉంచి, మోకాళ్లను మాత్రం కాస్త వంచి వాటిని నెమ్మదిగా భుజం వరకూ తీసుకురావాలి. ఆపై చేతి కండరాల్ని గట్టిగా హోల్డ్ చేయాలి. రెండు నిమిషాలాగి నెమ్మదిగా వదులుతూ యథాస్థానానికి చేతిని తీసుకురావాలి. ఇలా రోజూ ఐదారుసార్లు చేయాలి.

ట్రైసప్ ప్రెస్.. చేతుల్ని టోన్ చేయడానికి ఇది బెస్ట్ ఎక్స్‌అర్‌సైజ్. ముందుగా మీ పాదాలను భుజం వెడల్పులో ఉంచి, వెన్నుని నిటారుగా పెట్టి నిలబడండి. రెండు చేతులతో డంబెల్స్ పట్టుకోండి. ఆపై చేతుల్ని వదులుగా చేసి రెండు చేతులతో వెయిట్స్‌ని తలవెనక్కి తీసుకెళ్లండి. ఇప్పుడు చేతి కండరాల్ని బిగించి, నెమ్మదిగా వదలండి. ఇలా పది సార్లు చేస్తే సరి. కొవ్వు కరిగి చేతులు నాజూగ్గా మారతాయి. ఆర్మ్ సర్కిల్స్... నిటారుగా నిల్చొని రెండు చేతులను చాపి, వాటిని సర్కిల్ లాగా గుండ్రంగా తిప్పాలి. తర్వాత డైరెక్షన్ మార్చి మళ్లీ తిప్పాలి. ఇలా 30 సర్కిల్స్ చేయాలి. ఇలా చేయడం ద్వారా చేతుల్లోని కొవ్వు కరుగుతుంది. హ్యాండ్ స్ట్రెచ్... రెండు చేతులను వెనక్కి వంచి ఒకదాని సాయంతో మరొక దాన్ని బలంగా సాగదీయాలి. చేతులను ఇలా స్ట్రెచ్ చేయడం ద్వారా అక్కడి చర్మం బిగుతుగా మారుతుంది.

# నిద్రపోయేప్పుడు ఈ పొరపాట్లు చేస్తే.. మొటిమలు వస్తాయ్..!



అమ్మాయిలను ఎక్కువగా ఇబ్బందిపెట్టే.. సౌందర్య సమస్యల్లో మొటిమలు మొదటి ప్లేస్‌లో ఉంటాయి. మొటిమల కారణంగా నొప్పి, వాపు కూడా బాధపెడుతూ ఉంటాయి. మొటిమలు, మొటిమల కారణంగా వచ్చే మచ్చలు, గుంతలు మన ముఖాన్ని అందవిహీనంగా మారుస్తాయి. కాలుష్యం, శరీరంలో వేడి, అధిక సెబమ్ విడదల కావడం, హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపాలు, జన్యుపరమైన సమస్యలు వంటి కారణాల వల్ల మొటిమల సమస్య వేధిస్తూ ఉంటుంది. అంతేకాదు, మనం నిద్రపోయే విధానం కారణంగానూ, నిద్రపోయేప్పుడు మనం చేసే పొరపాట్ల కారణంగా మొటిమల సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

మేకప్ రిమూవ్ చేయకుండా నిద్రపోతున్నారా.. కొంతమంది ఓపిక లేక, నిర్లక్ష్యం కారణంగానూ..







కొందరు మేకప్ రిమూవ్ చేయకుండానే నిద్రపోతూ ఉంటారు. కొందరైతే మేకప్ సరిగ్గా రిమూవ్ చేయకుండా నిద్రపోతూ ఉంటారు. ఫలితంగా చర్మ రంధ్రాల్లో మేకప్ అవశేషాలు ఉండిపోయి.. మూసుకుపోతాయి. తద్వారా మొటిమలొస్తాయి. అంతేకాదు, మనం నిద్రపోయినప్పుడు.. శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలు పూర్తిగా పడిపోతాయి. తద్వారా చర్మంలో ఎక్కువ కొలాజెన్ ఉత్పత్తై.. చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఇది మన సౌందర్యాన్ని పెంచుతుంది. ఇది జరగాలంటే.. చర్మంపై ఎలాంటి మేకప్ ఉత్పత్తులు లేకుండా, క్రీమ్‌లు వాడకుండా ఉండడం మంచిది.

తలకు నూనె ఎక్కువ పెడుతున్నారు..
కొందరు ఉదయం తలస్నానం చేయవచ్చని.. రాత్రి పూట తలకు, జుట్టుకు ఫుల్‌గా నూనె పెట్టి నిద్రపోతుంటారు. అయితే, దీనికారణంగా.. మొటిమల సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. కుదుళ్లలోని జిడ్డుదనం పరోక్షంగా ముఖ చర్మంపై సీబమ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇలా అవసరానికి మించి ఎక్కువ నూనెలు ఉత్పత్తవడం వల్ల ముఖంపై మొటిమలొస్తాయి. కాబట్టి పడుకునే ముందు ఈ అలవాటును మానుకోమంటున్నారు నిపుణులు. దీనికి ప్రత్యామ్నాయంగా.. తలస్నానం చేయడానికి రెండు గంటల ముందు జుట్టుకు నూనె పట్టించి.. తలస్నానం చేయండి.

దిండు కవర్లు శుభ్రంగా లేకపోయినా..
కొందరు దిండు కవర్లు.. రెగ్యులర్‌గా మార్చరు. దీని కారణంగానూ మొటిమల సమస్య ఎదురవుతుందని నిపుణులు అంటున్నారు. సాధారణంగా మన చర్మం విడుదల చేసే నూనెలు, చెమట, బ్యాక్టీరియాతో పాటు మృతకణాలూ దిండు పైకి చేరతాయి. రోజూ ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. ఇక ఇదే దిండును రోజుల తరబడి ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి చేరి.. వాటిని మూసేస్తాయి. ఫలితంగా మొటిమలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారానికోసారి తప్పకుండా దిండు కవర్లను మార్చడం, దిండ్లను వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం, సిల్క్ బెడ్‌షీట్లు, దిండు కవర్లను ఉపయోగించడం మంచిది.



# పిల్లలు ఫోన్స్ ఎక్కువగా వాడుతున్నారా..









నేటి కాలంలో పిల్లలు ఫోన్స్‌కే అడిక్ట్ అయిపోతున్నారు. ఆ అలవాటుని దూరం చేయాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. పెరిగే పిల్లల్ని ఫోన్స్‌కి ఎంత దూరంగా ఉంచితే అంత మంచిది. కానీ, పిల్లలు ఫోన్ లేకుండా ఉండలేని పరిస్థితి. వారు కడుపు నిండా తినాలన్నా, పేరెంట్స్‌ని డిస్టర్బ్ చేయొద్దొన్నా మొదటగా వారిని ఎంగేజ్ చేసేది ఫోన్స్. కానీ, ఫోన్ వాడకం అంత మంచిది కాదు. ఈ అలవాటుని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

ఎంగేజ్ చేయడం.. అదే విధంగా, పిల్లలకి రకరకాల కళల్లో వారిని ఎంగేజ్ చేయాలి. ఉదహారణకి సంగీతం, పేయింటింగ్, డ్యాన్స్ ఇలా వారికి వేటిపై ఇష్టముందో తెలుసుకుని వాటిని నేర్చుకునేలా చేయండి. దీని వల్ల వారు కొత్త విషయాలని నేర్చుకుంటారు. దీంతో వారు ఫోన్ వాడకం తగ్గుతుంది.

బయట ఆడుకోనివ్వడం.. ఇంతకుముందు కాలంలో పిల్లలు బయట ఎక్కువగా ఆడుకునేవారు. కానీ, ఈ మధ్యకాలంలో పేరెంట్స్ అలా ఆడుకోనివ్వట్లేదు. ఇంట్లోనే బొమ్మలు కొనిచ్చి ఆడుకోమంటున్నారు. వీటి వల్ల పిల్లలు బోర్‌గా ఫీల్ అవుతారు. అలా కాకుండా ఉండాలంటే పిల్లల్ని బయటికి పంపించి ఆడుకోనివ్వండి. కొత్తగా పరిచయాలు, స్నేహాలు మొదలైతే వారు ఫోన్స్, టీవీల నుంచి దూరమవుతారు. బయట ఆడుకుంటారు. దీంతో వీరు మానసికంగా హెల్దీగా ఉంటారు.

కథల పుస్తకాలు.. అదే విధంగా పిల్లలకి మంచి బొమ్మలతో ఉండే కథల పుస్తకాలు, సాహిత్యం వంటివి ఇచ్చి చదువుకోమనొచ్చు. వీటి వల్ల పిల్లలు ఫోన్స్‌కి దూరం అవుతారు. కాబట్టి, ఇలా కూడా ట్రై చేయొచ్చు.

మీరు వాడకుండా.. అదే విధంగా, ఎప్పుడైనా పిల్లలు తల్లిదండ్రుల్ని చూసే ప్రతి విషయాన్ని నేర్చుకుంటారు. అందుకే వారి ముందు మీరు కూడా ఫోన్ వాడకాన్ని తగ్గించండి. వీలైతే వారు లేని సమయంలో ఫోన్స్ వాడండి. వారితో టైమ్ స్పెండ్ చేయండి. వారిని మరో పనిలో ఎంగేజ్ చేసి అప్పుడు మీరు ఫోన్ వాడేలా చూసుకోండి. అది కూడా అవసరం ఉంటేనే ఫోన్ వాడండి.

# హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నప్పుడు తినండి..











రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే చాలా సమస్యాలు. ఈ సమస్య తగ్గాలంటే ఐరన్ రిచ్ ఫుడ్స్ తినడం మంచిది. అవేంటో తెలుసుకోండి. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నప్పుడు వీటిని తినండి.. హిమోగ్లోబిన్ ఎర్ర రక్త కణాల్లో ఉండే ప్రోటీన్. ఇది శరీరానికి ఆక్సిజన్‌ని తీసుకెళ్తుంది. హిమోగ్లోబిన్ తయారు అవ్వడానికి ఐరన్ చాలా అవసరం. మీరు తీసుకునే ఫుడ్‌లో ఐరన్ లేకపోతే, శరీరం తగినంత ఎర్ర రక్త కణాలకు ఉత్పత్తి చేయలేకపోతుంది. దీంతో కణాలకు హిమోగ్లోబిన్ లోపిస్తుంది. హిమోగ్లోబిన్ తగ్గితే.. బాడీలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గితే రక్తహీనత ఏర్పడుతుంది. దీంతో నీరసం, బలహీనమవ్వడం, ఇతర సమస్యలకి కారణమవుతుంది. ఇలాంటప్పుడు హిమోగ్లోబిన్ స్థాయిలు పెరిగేందుకు డాక్టర్‌ని సంప్రదించడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకుంటే మీ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు.

గుడ్డు.. గుడ్డు కూడా ఐరన్‌కి మూలం. దీనిని తినడం వల్ల కూడా హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. దీంతో ఐరన్‌ని బాడీ అబ్జార్బ్ చేసుకుంటుంది. ఉడికించిన ఓ గుడ్డులో ఐరన్ ఉంటుంది. కాబట్టి, రోజూ గుడ్లు తినడం మంచిది. నారింజ, నిమ్మ.. ఈ రెండు పండ్లు కూడా ఐరన్ శోషణని పెంచుతుంది. ఈ సిట్రస్ ఫ్రూట్స్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ మొక్కల ఆధారిత మూలాల నుండి ఇనుము శోషణని పెంచుతుంది. ఐరన్ రిచ్ ఫుడ్స్‌తో పాటు విటమిన్ సి రిచ్ ఫుడ్స్ తింటే ఐరన్ శోషణని పెంచుతుంది..

పాలకూర.. పాలకూరలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన ఫోలేట్, ఐరన్ శోషణని మెరుగ్గా చేసే విటమిన్ సి వంటి ముఖ్య పోషకాలు కూడా ఉన్నాయి. వీటిని మీరు కూర, సలాడ్స్, ఆమ్లెట్స్, స్మూతీస్‌లా చేసుకుని తినొచ్చు.

హలీమ్ సీడ్స్.. వీటినే ఆలివ్ సీడ్స్, గార్డెన్ క్రెస్ సీడ్స్ అని కూడా అంటారు. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఈ చిన్న గింజల్ని తీసుకుంటే హిమోగ్లోబిన్ పెరుగుతుంది. 100 గ్రాముల హలీమ్ సీడ్స్ తింటే 11ఐరన్ పెరుగుతుంది. ఈ గింజల్లో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ సిలు కూడా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఫోలిక్ యాసిడ్ ఎర్ర రక్త కణాలు పెరుగుతాయి. విటమిన్ సి ఇనుము శోషణని పెంచుతుంది. వీటిని మీరు సలాడ్స్, పెరుగు, స్మూతీల్లో కలుపుకుని తినొచ్చు. దానిమ్మ.. దానిమ్మ మంచి టేస్టీ ఫ్రూట్. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దానిమ్మలో విటమిన్ సి కంటెంట్ ఐరన్ శోషణని పెంచుతుంది. దానిమ్మ గింజల్ని తీసుకున్నా, ఆ జ్యూస్ తాగినా హిమోగ్లోబిన్ పెరుగుతుంది. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. అందుకే, వీటిని తీసుకోవడం మంచిది.




## అంతర్జాతీయ వేదికపై మరోసారి..

అరుదైన ఘనత సాధించిన రష్మిక!పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. అంతర్జాతీయ వేదికపై రెండవసారి.. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక. ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక.. పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న " క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026"లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక వేదికపై వరుసగా రెండుసార్లు అవార్డులు అందజేస్తున్న తొలి భారతీయ నటిగా రష్మిక చరిత్ర సృష్టించింది. పైగా పుష్ప సినిమాతో జపాన్ లో భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈమెను క్రంచీరోల్ సంస్థ "ఇండియా స్వీట్ హార్ట్" గా అభివర్ణించింది. పుష్ప మూవీ తోనే సాధ్యం.. ఇకపోతే ఈ క్రెడిట్ మొత్తం పుష్ప సినిమాకే లభిస్తుందని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే పుష్ప సినిమాలో శ్రీవల్లి పాత్రతో అందరినీ ఆకట్టుకుంది రష్మిక. జపాన్లో ఈ సినిమా విడుదల చేసినప్పుడు శ్రీవల్లి పాత్రకు అక్కడి జపాన్ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి సోషల్ మీడియా ఫాలోయింగ్ చూసి నిర్వహకులు ఈమెను వరుసగా మళ్లీ ఆహ్వానించినట్లు తెలుస్తోంది .



## 10న విడుదలవుతున్న డెకాయిట్

అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.

## రాముడు, పరశురాముడు.. రెండూ రణ్‌బీర్ కపూరే



ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్ ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశు రాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశు రాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో..

## ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు




క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు 'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు.




ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక

## రామాయణం మూలకథ నుంచి తప్పకోరాదు

### ఆదిపురుష్ తప్పలను రామాయణలో చేయరాదు




ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డైరెక్టర్ నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్‌పై దివంగత నటుడు దారసింగ్ కుమారుడు, నటుడు విందు దారసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల విడుదలైన రామ టీజర్‌లో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించిన ఆయన.. అదే సమయంలో మేకర్స్‌కు ఒక సున్నితమైన హెచ్చరిక చేశాడు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కం చేటప్పుడు మూల కథ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా ప్రేక్షకులు అస్సలు ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశాడు. దిగ్గజ నటుడు దారసింగ్.. గతంలో రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడి పాత్రలో జీవించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న విందు మాట్లాడుతూ.. రామాయణ్ టీజర్ చాలా అద్భుతంగా, ఎంతో అందంగా ఉంది. అయితే ఇక్కడ ఒక కఠినమైన నియమం ఉంది. రామానంద్ సాగర్ గారు తీసిన రామాయణం మనందరి హృదయాల్లో, మనస్సుల్లో బలంగా నాటుకుపోయింది. అది ఒక చరిత్ర, ఎప్పటికీ నెంబర్ వన్. ఇప్పుడు రాబోతున్న సినిమా ఆ స్థాయిని అందుకుంటే మాత్రం రికార్డులను తిరగరాసే సూపర్ హిట్ అవుతుంది. కానీ కథలో అనవసర మార్పులు చేసినా, పాత్రలను మరీ భయంకరంగా అసురుల తరహాలో చూపించినా జనాలు అస్సలు అంగీకరించరు అని విందు పేర్కొన్నాడు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నేను చూసిన దాన్ని బట్టి తివారీ గారి 'రామాయణ్' చాలా మెరుగ్గా కనిపిస్తోంది. అసలు ఆదిపురుష్‌లో ఏం చూపించారో నాకే అర్థం కాలేదు. ఆ ట్రైలర్ చూసినప్పుడే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నాకు అర్థమైపోయిందన్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.